పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 22 బుధవారం 22-4-2026 పేజీలు 12 వెల 5/-

# మోదీ ఒక మహిళా వ్యతిరేకి

## కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వ్యాఖ్యలు




**చెన్నై, ఏప్రిల్ 21 : మీడియా టుడే**
ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆయనను ఓ ఉగ్రవాది అంటూ సంభోదించారు. అలాంటి వ్యక్తితో అన్నాడీఎంకే పార్టీ ఎలా పొత్తు పెట్టుకుంటుందని ప్రశ్నించారు. మరో రెండు రోజుల్లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం చెన్నైలో కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కలిసి ఖర్గే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మోదీ సమానత్వాన్ని విశ్వసించరు. ఆయన పార్టీ కూడా సమానత్వాన్ని, న్యాయాన్ని విశ్వసించదు. అలాంటి వారితో చేతులు కలిపి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారు' అంటూ అన్నాడీఎంకేపై ఖర్గే మండిపడ్డారు. తమిళనాడు ఎన్నికలను బీజేపీ నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా ఖర్గే అభివర్ణించారు. ప్రధానిని 'ఉగ్రవాది' అనడంపై విలేకరులు ప్రశ్నించగా.. ఆయనను ఉగ్రవాది అని తాను అనలేదని, ప్రత్యర్థులను మోదీ భయపెడుతున్నారని అన్నానని ఖర్గే వివరణ ఇచ్చారు. 'ఐటీ, ఈడీ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయన చేతుల్లో ఉన్నందున మోదీ ఎల్లప్పుడూ మమ్మల్ని భయపెడుతున్నారని అన్నాను. ఆయనో అబద్ధాలకోరు. మహిళా వ్యతిరేకి, పేదల వ్యతిరేకి. మోదీని నమ్మొద్దు. గత 12 ఏళ్లలో దేశ ప్రజలకు ఆయన చేసిందేమీ లేదు' అని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్-డీఎంకే కూటమికే ఓటు వేయాలని తమిళనాడు ప్రజలను ఖర్గే కోరారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. 'కాంగ్రెస్ పార్టీ ఇంతగా దిగజారిపోవడం సిగ్గుచేటు. దేశప్రజలు ఎన్నుకున్న ప్రధానిని వారు ఉగ్రవాది అంటున్నారు. ప్రధానిని, దేశ ప్రజలను అవమానించినందుకు ఖర్గే క్షమాపణ చెప్పాలి. ఖర్గే, రాహుల్ గాంధీలను ప్రజలు క్షమించరు. తమిళనాడు ఎన్నికల్లో అన్నాడీఎంకే-బీజేపీ కూటమికి ఓటు వేయడం ద్వారా వారికి తగిన గుణపాఠం చెబుతారు' అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సీఎం స్టాలిన్ కూడా క్షమాపణ చెప్పాలని గోయల్ డిమాండ్ చేశారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఖర్గే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడి అని అందులో పేర్కొంది.

**బెంగాల్లో 2.5 లక్షల కేంద్ర బలగాలు!**
పశ్చిమ బెంగాల్లో తొలి దశ పోలింగ్ ముంగిట మరో రాజకీయ వివాదం తలెత్తింది. హింసాకాండను నిరోధించడానికి ఎన్నికల కమిషన్(ఈసీ) అసాధారణ రీతిలో దాదాపు 2.4 లక్షల మంది కేంద్ర పారామిలిటరీ జవాన్లను (2,400 కంపెనీలు) రాష్ట్రంలో మోహరించింది. దీనిపై పాలక టీఎంసీ కేంద్రప్రభుత్వంపై విరుచుకుపడింది. మిలిటరీ ద్వారా రాష్ట్రాన్ని హస్తగతం చేసుకోవాలని మోదీ సర్కారు భావిస్తోందని ఆరోపించింది. బెంగాల్లో 152 అసెంబ్లీ స్థానాల్లో గురువారం తొలి దశ పోలింగ్ జరగనుంది. కేంద్ర బలగాలన్నీ యుద్ధానికి సిద్ధమవుతున్నట్లుగా వాటి మోహరింపు ఉందని రాజకీయ వ్యాఖ్యాత చంద్రకుమార్ బోస్ అన్నారు. అయితే, ఎన్నికల వేళ గతంలో చాలా హింస జరిగిందని, ఈసారి అలా జరగవద్దనే భారీగా బలగాలను మోహరించామని ఈసీ తెలిపింది.

# కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్



**హైదరాబాద్, ఏప్రిల్ 21 మీడియా టుడే**
రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో భూభారతి ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, భూముల రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ ఉండాలన్న నిబంధననూ అమలు చేస్తున్నామని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని మోటాపురం గ్రామంలో సర్వే నంబరు 156/ఇ/1లో ఎకరా నాలుగు గుంటల భూమికి సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని వెల్లడించారు. గ్రామానికి చెందిన భాగం కిషన్‌రావు అనే రైతు అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వం రావుకు భూమిని విక్రయించారని.. రిజిస్ట్రేషన్ సందర్భంగా తహసీల్దార్ భూ పటాన్ని, భూధార్ నంబరును కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ విధానాన్ని దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రతి భూమికి ఖచ్చితమైన సర్వే మ్యాప్, ప్రత్యేక భూధార్ నంబరు కేటాయిస్తామని తెలిపారు. ఇలా చేయడం వల్ల భూ హక్కులకు సంబంధించి ఎలాంటి సందేహాలకు తావుండదన్నారు. భూ హక్కులకు భరోసా కల్పిస్తామని, భూభారతి పోర్టల్ దేశానికే ఆదర్శంగా నిలవనుందని ఆయన తెలిపారు.

# తెలంగాణ నుంచి 8 కొత్త రైళ్లు

**తిరుపతి, తిరుచానూరు, శీగంగానగర్, జైపూర్, భువనేశ్వర్‌లకు సర్వీసులు**

**రైల్వేశాఖ ప్రకటన.. కిషన్‌రెడ్డి హర్షం**

**ఇప్పటిదాకా ఈ ప్రత్యేక రైళ్లన్నీ ఇక రెగ్యులర్ రైళ్లు**

**రైల్వే అధికారుల వెల్లడి**



హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 21 **మీడియా టుడే**
రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని వివిధ స్టేషన్ల నుంచి ఎనిమిది కొత్త రైళ్లను ప్రకటించింది. కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి స్టేషన్ల నుంచి ఏపీలోని తిరుపతి, తిరుచానూరు, రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్, జైపూర్, ఒడిశాలోని భువనేశ్వర్‌కు కొత్త రైళ్లను నడనున్నట్లు కేంద్ర రైల్వే శాఖ తెలిపిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వీటిలో తిరుపతి, తిరుచానూరు వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకోసం 5 రైళ్లు కొత్తగా అందుబాటులోకి రానున్నాయి. దీంతోపాటుగా భువనేశ్వర్, జైపూర్, శ్రీగంగానగర్ వంటి సుదూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు లబ్ధి చేకూరనుంది. రైల్వే శాఖ నిర్ణయం పట్ల ఎక్స్ వేదికగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కాగా ఇప్పటికే ఈ ప్రత్యేక రైళ్లు ఆయా ప్రాంతాల నుంచి నడుస్తున్నాయని, ఈ ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ రైళ్లుగా మార్చాలని రైల్వేశాఖ నిర్ణయించిందని రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్లు రెగ్యులర్ రైళ్లుగా మారడంతో ప్రయాణికులపై అదనపు చార్జీల భారం ఉండదని వెల్లడించారు.

# బస్సులు బంద్!

**సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్టీసీ జేఏసీ సమ్మె బాట**

**సచివాలయంలో సుదీర్ఘ చర్చలు విఫలం**

**4 వారాల గడువు కోరిన అధికారుల కమిటీ.. అంగీకరించని ఆర్టీసీ జేఏసీ**

**అర్ధరాత్రి నుంచే బస్సుల నిలిపివేత**

**65 లక్షల మంది ప్రయాణికులకు తిప్పలు**

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సర్కారు దృష్టి**



**హైదరాబాద్, ఏప్రిల్ 21 : మీడియా టుడే**
ప్రగతి రథ చక్రంగా పిలుచుకునే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) బస్సు మరోసారి నిలిచిపోయింది. సమస్యల పరిష్కారం కోసం నాలుగు వారాలు సమయం ఇవ్వాలన్న ప్రభుత్వ ఉన్నతాధికారుల కమిటీ ప్రతిపాదనను ఆర్టీసీ జేఏసీ తిరస్కరించింది. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ మంగళవారం అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి దిగింది. దీనితో విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికుల ఇబ్బంది తప్పని పరిస్థితి నెలకొంది. సమ్మె నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపైనా ప్రభుత్వం దృష్టిసారించింది. రద్దీ మార్గాల్లో అద్దె బస్సులు నడపాలని, ప్రైవేటు వాహనాలు అధిక ధరలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నలుగురు ఐఏఎస్ అధికారుల కమిటీ మంగళవారం సాయంత్రం సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నాయకులతో భేటీ అయింది. సుమారు నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. జేఏసీ డిమాండ్ చేసిన అంశాలను క్షుణ్నంగా పరిశీలించిన అధికారులు.. సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల గడువు కావాలని, అప్పటివరకు సమ్మె వాయిదా వేయాలని కోరారు. కానీ గడువు ఇచ్చేందుకు జేఏసీ నాయకులు నిరాకరించారని, అధికారులు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి వివరించారని తెలిసింది.

సచివాలయం నుంచి బయటికి వచ్చిన ఆర్టీసీ జేఏసీ నేతలు.. చర్చలు విఫలమయ్యాయని, సమ్మెలోకి వెళుతున్నామని రాత్రి 9 గంటల తర్వాత ప్రకటించారు. ప్రభుత్వం ముందు కొత్త డిమాండ్లు ఏమీ పెట్టలేదని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నామని జేఏసీ నాయకులు తెలిపారు. కాగా, ఆర్టీసీ సొంత, అద్దె బస్సులు కలిపి సుమారు 10 వేల బస్సులు నడిపిస్తోంది. రోజు సగటున 65 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. అందులో అత్యధికంగా హైదరాబాద్‌లోనే 25 లక్షల మందికిపైగా ప్రయాణిస్తుంటారు. వీరందరిపైనా సమ్మె ప్రభావం పడే అవకాశం ఉంది. మరోవైపు గతంలో సమ్మె సమయంలో ఎదురైన ఇబ్బందుల నేపథ్యంలో.. కొందరు సిబ్బంది సమ్మెకు దూరంగా ఉండాలని నిర్ణయించినట్టు సమాచారం. ఈ క్రమంలో అద్దె బస్సులు, ఎలక్ట్రిక్ బస్సులు నడిచే అవకాశం ఉంది. అయితే సమ్మెను కాదని ఏ బస్సు రోడ్డెక్కినా అడ్డుకుంటామని ఆర్టీసీ జేఏసీ నాయకులు ప్రకటించారు. సమ్మె విరమణకు సంబంధించి జేఏసీ నాయకులతో బుధవారం మరోసారి అధికారుల కమిటీ చర్చలు జరగనున్నాయి.

**తెలంగాణలో సమ్మె రెండోసారి**
సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగడం తెలంగాణ రాష్ట్రంలో ఇది రెండోసారి. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు ఏకంగా 55రోజుల పాటు సమ్మె చేశారు. ఆ సమ్మెలో పాల్గొన్న కార్మికులపై బీఆర్ఎస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మరోసారి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు.

**పరిష్కరిస్తాం.. సమ్మె వద్దు: మంత్రి పొన్నం**
ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిశీలించి, పరిష్కరించేందుకు అధికారుల కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. "ఆర్టీసీలో పలు సమస్యలపై ప్రభుత్వానికి వినతులు అందాయి. వాటిని క్షుణ్నంగా పరిశీలించిన అనంతరం తగిన సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. నిత్యం 65 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. అందులో చాలా మంది విద్యార్థులు, గ్రామీణ ప్రాంత పేద ప్రజలే. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సమ్మె వద్దు" అని విజ్ఞప్తి చేశారు. కాగా, కార్మికుల డిమాండ్లలో కొన్ని ఆర్థికపరమైన, సంక్లిష్ట అంశాలు ఉన్నాయని.. వాటిని లోతుగా పరిశీలిం చి పరిష్కరించేందుకు సమయం పడుతుందని ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి చెప్పారు. అందుకే 4 వారాలు గడువు కోరామని తెలిపారు. కానీ కొన్ని సంఘాలు వాస్తవాలను విస్మరించి, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. సంస్థ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కార్మికులం తా విధులకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

**డిమాండ్లన్నీ పరిష్కారమయ్యే వరకు సమ్మె: జేఏసీ ఛైర్మన్**
ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల పునరుద్ధరణ, ఎన్నికలు సహా మొత్తం 32 సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదువు వెంకన్న ప్రకటించారు. సమ్మె నోటీసు ఇచ్చిన 41 రోజుల తర్వాత ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. అది కూడా ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి చర్చలు అనడం సరికాదని పేర్కొన్నారు. తాము ఎవరి ఒత్తిడికీ తలొగ్గబోమన్నారు. అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని వెంకన్న విమర్శించారు. దీనితో తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేసేందుకే ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని మండిపడ్డారు.

# 'ఓటుకు నోటు'లో స్టే ఎత్తేస్తే రేవంత్ జైలుకే

**ముఖ్యమంత్రి పదవీ ఊడిపోవడం ఖాయం**

**కేసీఆర్‌కు పోటీగా సీఎం సభ పెట్టడం సిగ్గు చేటు**

**కేసీఆర్ ఆదేశాల మేరకే నేను, మరో ఇద్దరం కలిసి ఢిల్లీకి వెళ్లాం..**

**దాచిపెట్టేదేం లేదు: హరీశ్‌రావు**




**హైదరాబాద్, మీడియా టుడే**
ఓటుకు నోటు కేసుకు సంబంధించి స్టేను సుప్రీం కోర్టు ఎత్తేస్తే రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లాల్సిందేనని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఈ కేసులో బీఆర్ఎస్ తరపున జగదీశ్ రెడ్డి, డాక్టర్ సంజయ్, సత్యవరాథోడ్, మహమూద్‌అలీ ఇంప్లీడ్ అయ్యారని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు సుప్రీం కోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ ఉందని, ఇందులో స్టే వెకేట్ అయితే.. రేవంత్ ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడమే కాకుండా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతోనే సీనియర్ న్యాయవాదులను కలిసేందుకే ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ వినోద్, తాను బహిరంగంగా శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి వెళ్లామని, అందులో దాచిపెట్టేదేం లేదని అన్నారు. కాళేశ్వరం కేసులో తీర్పు ఏవిధంగా వచ్చినా సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి ఉంటుందని, అలాగే మే 6న హైకోర్టులో రానున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుల కోసం సీనియర్ లాయర్లను సంప్రదించడానికి ఢిల్లీ వెళ్లామన్నారు. ఈ విషయమై రేవంత్‌రెడ్డి మీడియాకు లీకులిస్తూ డ్రామాలు ఆడారని, విషయం లేనివాళ్లే ఇలాంటి చిల్లర పనులు చేస్తారని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ జరుగుతుందని తెలిసి, ఆ సభకు పోటీగా అదే జిల్లాలో అదే సమయానికి రేవంత్‌రెడ్డి మాట్లాడటం ఆయన సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమన్నారు.

# 27న బీఆర్ఎస్ ప్రత్యేక సమావేశం

**కేసీఆర్ అధ్యక్షతన జరిగే భేటీలో పాల్గొననున్న ముఖ్య నేతలు**

**పార్టీ సంస్థాగత నిర్మాణం, తాజా రాజకీయాలపై చర్చ**



**హైదరాబాద్, ఏప్రిల్ 21 మీడియా టుడే**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, పార్టీ రజతోత్సవ సంబరాల ముగింపును పురస్కరించుకొని ఈనెల 27న ఆ పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నేతలందరూ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సంస్థాగత నిర్మాణం, పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాల్సిన అంశాలపై కేసీఆర్ మాట్లాడనున్నారు. ముఖ్యంగా పార్టీ సభ్యత్వాల నమోదు, పునరుద్ధరణ వంటి అంశాలపైనా సుదీర్ఘంగా చర్చించనున్నారు. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ క్యాడర్‌ను ముందుకు తీసుకెళ్లడం, సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసే అంశాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై కూడా ఈ భేటీలో స్పష్టతరానుంది. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ ఆదేశించింది. మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లను కూడా ఈ భేటీకి ఆహ్వానించినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

# త్వరలో జాతీయ కోల్ ఎక్స్ఛేంజ్: కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 21 : మీడియా టుడే**
థర్మల్ కేంద్రాలు తమకు నచ్చిన చోట, నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు వీలుగా జాతీయ కోల్ ఎక్స్ఛేంజ్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థలు పోటీ మార్కెట్‌లో నిలబడాలంటే, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని తక్కువ ధరకే బొగ్గును విక్రయించాలని ఆయన సూచించారు. ఢిల్లీ నుంచి సింగరేణితో పాటు దేశంలోని పలు బొగ్గు కంపెనీల అధికారులతో కిషన్‌రెడ్డి వర్చువల్ సమావేశం నిర్వహించి, ఇంధన రంగంలో దేశాన్ని స్వయం సమృద్ధి చేయడంపై దిశానిర్దేశం చేశారు. సింగరేణి సంస్థ కూడా పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని, ఇదే క్రమంలో కొత్త గనులు కూడా దక్కించుకోవాలని సూచించారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకూ కొంటాం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్. ఏప్రిల్ 21( మీడియాటుడే):-**
మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. నాయినోని పల్లి మరియు హన్వాడ గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతన్న రాత్రింబవళ్లు కష్టపడి పండించిన "చివరి గింజ వరకూ కొంటాం" అంటూ రైతులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి. రైతే రాజు అని, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, రైతులు తమ పంటలను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. మధ్యవర్తుల మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సారథ్యంలో రైతు సంక్షేమానికి ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర అందించడంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతుల ఆర్థిక భారం తగ్గించేందుకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి ఉపశమనం కల్పించామని తెలిపారు. 'రైతు బంధు' పథకం ద్వారా పెట్టుబడి సహాయం అందిస్తున్నామని, కౌలు రైతుల కోసం 'ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా' పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రైతు సంక్షేమ చర్యలు కీలకమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేసవి దృష్ట్యా చల్లటి తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గన్నీ బస్తాలు సమృద్ధిగా సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులు సులభంగా తమ ధాన్యం విక్రయించుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, నవనీత, యాదిరెడ్డి, సర్పంచ్లు బొట్టు శ్రీను, శ్రీను నాయక్, ఇస్నాతి సుధాకర్, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, తిరుపతయ్య, షబ్బీర్ హుస్సేన్, మోహన్, క్రిష్ణ, ఎం.నర్సింహులు, వెంకటయ్య, బొక్కి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నమొక్క జొన్న రైతులు

### పట్టించుకోనిపాలకులు.ప్రభుత్వం.

### బి ఆర్ ఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య



**నేలకొండపల్లి ఏప్రిల్ 21 మిడిల్ టుడే**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే సమయం వచ్చేసరికి తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారనినేలకొండపల్లిమండల బి ఆర్ ఎస్.పార్టీఅధ్యక్షుడుఉన్నంబ్రహ్మయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నేలకొండపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అని ఆయనప్రశ్నించారు.నేలకొండపల్లి మండలంలో 32గ్రామపంచాయతీలు ఉంటే కేవలం ఒక్కమొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని బ్రహ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే నేలకొండపల్లి మండలంలో 500 ఎకరాలలో మొక్కజొన్న సాగు అవుతుందని ఆయన చెప్పారు. అధికారులు దానికి తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా కేవలం ఒక్కటే ఏర్పాటు చేయటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. ఒకటే కొనుగోడు కేంద్రం ఉండటం వలన నేలకొండ పని పరిసర ప్రాంతాలలో సాగు చేస్తున్న రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చిందని దీంతో ప్రైవేట్ వ్యాపారులు క్వింటాకు నాలుగు నుంచి 500 వరకు తక్కువగా కొనుగోడు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేలకొండపల్లి పరిసర ప్రాంతాలలోని గువ్వల గూడెం లో (620)అక్క జొన్నలు అమ్ముకో వడంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులు చెరువు మాదారం గ్రామంలో (637) ఎకరాలలో ముజ్జుగూడెం గ్రామంలో(720) ఎకరాలలో ఆచర్లగూడెం గ్రామంలో (220)ఎకరాలలో అనాసాగరం గ్రామంలో (190) ఎకరాలలో చందాపురంలో (140)ఎకరాలలో బోదుల బండ గ్రామంలో (250) ఎకరాలలో కోనాయిగూడెం గ్రామంలో (100) ఎకరాలలో నేలకొండపల్లి రెవిన్యూ పరిధిలో దాదాపు(150) ఎకరాలలో రైతులు మొక్కజొన్నను సాగు చేశారని బ్రహ్మయ్య చెప్పారు.ప్రభుత్వం వెంటనే ఈ గ్రామాల పరిధిలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైకంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని బ్రహ్మయ్య చెప్పారు.

# మాలల జనాభా తగ్గింపుపై కుట్రలు

## - మాల జన సమితి జేపీసీ అధ్యక్షులు చెట్టి సురేష్ - రీసర్వేకు డిమాండ్

**అశ్వాపురం ,ఏప్రిల్21(మీడియా టుడే):**
రాష్ట్రంలో మాలల జనాభాను కావాలనే తక్కువగా చూపిస్తూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడానికి కుట్రలు జరుగుతున్నాయని మాల జన సమితి జేపీసీ పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు చెట్టి సురేష్ ఆరోపించార ు.అశ్వాపురంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు విద్య, ఉపాధి అవకాశాల్లో అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వేలో కూడా మాలల పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. 2011 జనాభా లెక్కల్లో 17 లక్షలకు పైగా ఉన్న మాలల సంఖ్య తాజా సర్వేలో 14 లక్షలకు పడిపోవడం వెనుక ప్రభుత్వ ఉద్దేశ్యపూర్వక వైఖరి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. మాల ఉపకులాలను విడదీసి వేరుగా లెక్కించడం ద్వారా అసలు జనాభాను తగ్గించి చూపించే ప్రయత్నం జరిగిందని తెలిపారు. నేతకాని, మాలసాలెల, మాల బైండ్ల వంటి ఉపకులాలను ఇతర గ్రూపుల్లో చేర్చడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.ఈ సర్వే శాస్త్రీయంగా జరగలేదని పేర్కొంటూ, వెంటనే రీసర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగం కల్పించిన హక్కులతో కొంతమంది మాలలు అభివృద్ధి సాధిస్తే అగ్రవర్ణాలు సహించలేకపోతున్నాయని, ఇంకా మెజారిటీ మాలలు వెనుకబడి అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మాలలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఈ అంశంపై స్పందించకపోవడం బాధాకరమని, మాలల సమాజానికి జరుగుతున్న అన్యాయంపై స్పందించలేని ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాల విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు మేల్కొని పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల జన సమితి అశ్వాపురం అధ్యక్షుడు చెట్టి మనోజ్ కుమార్, మాల మహానాడు జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్, జూపల్లి ధ్రువకుమార్, చెట్టి మల్లేష్, రావుల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సమావేశాలు సరే మర్మత్తులు ఏవి

### -ప్రజలకు తప్పని తిప్పలు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 21:**
రాయికల్ మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి రెండు నెలలు గడుస్తున్నా పట్టణంలో అభివృద్ధి పనులు ముందుకు సాగటం లేదు. పాలక వర్గ సర్వసభ్య సమావేశాలు జరుగుతున్న తాగునీటి పైపులైను మరమ్మత్తులపై దృష్టి సారించడం లేదు. 9వ, 10వ వార్డులలో పైపు లైను మరమ్మత్తుల కోసం ఐదు నెలల క్రితం తవ్వారు. మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ద్విచక్ర వాహనంపై కూడా వెళ్లే పరిస్థితి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నా పట్టించుకునే వారు కరువైనారు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలు మార్లు విన్నవించుకున్నా పనులు చేయడం లేదని వార్డు ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీరామ రథానికి భక్తుల ఘన స్వాగతం



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 21:**
అయోధ్య శ్రీరామ మందిరం నుండి వచ్చిన శ్రీరామ రథానికి మూడో వార్డు భక్తులు ఘన స్వాగతం పలికారు. భక్తి శ్రద్ధలతో మహిళలు మంగళ హారతులు ఇచ్చి దేవుని పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంతులు ఆశీర్వచనాలు అందించి భక్తులకు ధార్మిక సందేశాలు తెలియజేశారు.చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సీతారాముల విగ్రహాలను భక్తి భావంతో పూజించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రీరామ నామస్మరణతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల సమిష్టి పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# లేబర్ కోడ్ ఎత్తివేయాలి

### ఐఎఫ్టియు నాయకులు శివ బాబు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర ఏప్రిల్ 21**
ఐ ఫ్ టీ యు జిల్లా కమిటీ పిలుపు మేరకు చీర్యాల గ్రామంలో మంగళవారం అఖిల భారత లేబర్ డిమాండ్స్ డే ను పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కార్మికులు పని చేసే ప్రదేశాల్లో నల్ల బ్యాచి ధరించి జెండాలు పట్టుకొని నీరసన తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు శివబాబు మాట్లాడుతూ కొన్ని రాష్ట్రల లో లేబర్ కోడ్ ఎత్తివేసి పని గంటలు పెంచే విధంగా చేస్తున్నారని, కావున పని గంటలు 8 గంటల వరకే కొనసాగించాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్మికులు పాల్గొన్నారు.

# విబిజరాంజీ పథకాన్ని రద్దు చేయాలి

**ఉపాధి భద్రతకు చర్యలు చేపట్టాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు కేవీ రామిరెడ్డి**




**నేలకొండపల్లి ఏప్రిల్ 21 మీడియా టుడే**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలుకథం తొక్కారు.తొలుత స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నుండి భారీ ర్యాలీగా బయలుదేరి ప్లకార్డులతో నినాదాలు చేసుకుంటూ స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘంరాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు అధ్యక్షతనజరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల సహకారంతో నాటి యూపీఏ హయాంలో వ్యవసాయ కార్మికుల వలసలను నివారించాలని తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కూలీల బతుకులకు భద్రత కల్పించిన ఉపాధి హామీ పథకాన్ని విబిజిరాంజీ పథకంగా మార్పు చేసి పని ప్రదేశంలో అనేక షరతులు విధించి చివరకు పథకాన్ని తొలగించేందుకు పూనుకుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కూలీలకు సకాలంలో బిల్లులు అందక సరిపడా పని దినాలను కల్పించకపోవడంతో పనులు లేక కూలీలు అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్న ప్రదేశంలో కూలీలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వ నూతనంగా తీసుకొచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి జాబు కార్డు మంజూరు చేసి ఏడాదికి 150 రోజులు పాటు ఉపాధి పనిని కల్పించాలని, రోజువారి కూలీ 600 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్లు మంజూరి చేయాలని,రెండు పూటల ఫోటో విధానాన్ని రద్దు చేయాలని, ఏడాదికి ఉపాధి కూలీలకు12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు, రైతుసంఘం జిల్లా నాయకులుగుడవర్తి నాగేశ్వరరావు,సిఐటియు సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు,రచ్చ నరసింహారావు,దుగ్గి వెంకటేశ్వర్లు,భూక్య కృష్ణ పగిడికత్తుల నాగేశ్వరరావు, పెద్దిరాజు నరసయ్య, కే జానకి సామలేటి పద్మ, ప్రమీల,విజయ, శ్యామలైటి ముత్తమ ్మ,కాలువ కోటేశ్వరరావు ,దేగలహరి ప్రసాద్, గిరిజాలఉపేందర్, గాదే వెంకటేశ్వరరావు,మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, పసుపు లేటి నారాయణ, కంటి పుల్లయ్య, మధు, దేగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ప్రాంతంలో మొక్కజొన్న కొనుగోలు

### -నిల్వలపై సమీక్ష సమావేశం



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 21, మీడియా టుడే.**
వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నర్సంపేట ప్రాంతానికి సంబంధించిన మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లు మరియు నిల్వల అంశాలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఈ సీజన్‌లో మొక్కజొన్న పంటకు మంచి దిగుబడి వచ్చినట్లు తెలిపారు. సుమారు 72 వేల ఎకరాల్లో సాగు చేయగా, సుమారు 2.25 మెట్రిక్ టన్నుల దిగుబడి నమోదైందన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలని, నిల్వల విషయంలో సరైన ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల నుండి మొక్కజొన్నను ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి, మద్దతు ధర చెల్లింపులు సమయానికి జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయడానికి గోదాముల్లో తగిన ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని, నిల్వ సమయంలో నాణ్యత పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డిసిఓ నీరజ, మార్క్‌ఫెడ్ డీఎం రంజిత్ రెడ్డి, సంబంధిత మండలాల తహసిల్దార్లు, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి పరామర్శ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 21 :**
వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి పరామర్శించారు. కంది మండల బీజేపీ మాజీ అధ్యక్షులు సదానందచారి కుమారుడు ప్రమాదవశాత్తు మృతి చెందగా.. వారి కుటుంబం సభ్యులను జులకల్ గ్రామంలో పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. భగవంతుడు ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిపించాలని కోరుకున్నారు. అనంతరం రామచంద్రపురం బీహెచ్ఈఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ బాలరాజు భార్య మంజుల ప్రమాదవశాత్తు మృతి చెందగా.. మెడికవర్ హాస్పిటల్ లో మృతదేహం వద్ద నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్సీతో పాటు బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, బీజేపీ నాయకులు వెంకట నర్సింహా రెడ్డి, పోచారం రాములు తదితరులు ఉన్నారు.

# మాలల పై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న రేవంత్ ప్రభుత్వం

**మాలమహానాడు నేలకొండపల్లి మండల అధ్యక్షుడు బట్ట పోతుల ప్రకాశం**



**నేలకొండపల్లిఏప్రిల్21 మీడియా టుడే**
రాష్ట్రంలో మాలల జనా భాను కావాలనే తక్కువగా చూపిస్తూ వారిఆత్మగౌరవాన్ని దెబ్బతీయడానికి కుట్ర జరుగు తుందని నేలకొం డపల్లి మండల మాల మహానాడు అధ్యక్షుడు బట్ట పోతుల ప్రకాశం తీవ్రంగా ఆరోపించారు. మంగళవారం నేలకొండపల్లిలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ.ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు విద్య, ఉపాధి అవకాశాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వేలో కూడా మాలల పట్ల వివక్ష త స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. 2011జనాభా లెక్కల్లో 17 లక్షలకు పైగా ఉన్న మాలల సంఖ్య తాజా సర్వేలో 14 లక్షలకు పడిపోవడం వెనుక ప్రభుత్వ కుట్ర ఉందని ఆయన పేర్కొన్నారు. మాలలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వక వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని. జనాభా పెరగాలి గాని ఎలా తగ్గుతుందని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు సర్వేలతో మాలల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆయనకి రానున్న ఎన్నికల్లో మాలలు తగిన బుద్ధి చెబుతారని ప్రకాశం చెప్పారు.మాల ఉపకులాలను విడదీసి వేరుగా లెక్కించడం ద్వారా అసలు జనాభాను తగ్గించి చూపించే ప్రయత్నం జరిగిందని ఆయన చెప్పారు.నేతకాని,మాలసాలెల, మాల బైండ్ల వంటి ఉపకులాలను ఇతర గ్రూపుల్లో చేర్చడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రకాశం ఆరోపించారు.ఈ సర్వే శాస్త్రీయంగా జరగలేదని పేర్కొంటూ, వెంటనే రీసర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగం కల్పించిన హక్కులతో కొంతమంది మాలలు అభివృద్ధి సాధిస్తే అగ్రవర్ణాలు సహించలేకపోతున్నాయని, ఇంకా మెజారిటీ మాలలు వెనుకబడి అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మాలలకు చెందిన ఎమ్మెల్యేలు,ఎంపీలు,మంత్రులు ఈ అంశంపై స్పందించకపోవడం బాధాకరమని, మాలల సమాజానికి జరుగుతున్న అన్యాయంపై స్పందించలేని ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాల విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు మేల్కొని పోరాడాలని ప్రకాశం పిలుపునిచ్చారు.

# అమర్‌నాథ్ యాత్రికుల ఆరోగ్య భద్రతకు ముందస్తు పరీక్షలు తప్పనిసరి

**కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య తనిఖీలు... డా. పి. రాధ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (ఏప్రిల్ 21):**
అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం ముందస్తు ఆరోగ్య పరీక్షలను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పి. రాధ తెలిపారు.యాత్రకు వెళ్లదలచిన ప్రతి యాత్రికుడు తన ఆరోగ్య స్థితి యాత్రకు అనుకూలంగా ఉందో లేదో నిర్ధారించుకునేందుకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షలు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ సెలవులు మినహా అన్ని పని దినాల్లో కార్యాలయ సమయాల్లో యాత్రికులు ఆసుపత్రిని సందర్శించి పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. యాత్రికులు తమ గుర్తింపు పత్రాలతో పాటు అందుబాటులో ఉన్న వైద్య రికార్డులను వెంట తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమం యాత్రికుల ఆరోగ్యం, సంక్షేమాన్ని కాపాడటంతో పాటు యాత్రను సురక్షితంగా, సాఫీగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యగా అధికారులు పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం మల్కాజిగిరి మునిసిపాలిటీ కార్యాలయం పక్కన ఉన్న మేడ్చల్--మల్కాజిగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు.

# రేవంత్ రెడ్డి, కేసీఆర్ రాహువు, కేతువు

**ఇద్దరూ ఒక్కటై తెలంగాణ ప్రజలను చంపుకుతింటున్నారు.- కేంద్రమంత్రి బండి సంజయ్**





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఫిబ్రవరి 21 :**
కరీంనగర్ నగర పరిధిలో మంగళవారం రేకుర్తి చెరువు పునరుద్ధరణ పనులను ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాళేశ్వరం స్కాంలో కేసీఆర్ ను కాపాడుతోంది రేవంత్ రెడ్డే అని రూ.9 వేల కోట్లపైనే అవినీతి విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాశారని, లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని తేజస్వీ వ్యాఖ్యలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రీకరించాయి అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను తేజస్వీ దేశభక్తులతో పోల్చారుకేసీఆర్, రేవంత్ రెడ్డిలపై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.కరీంనగర్ రేకుర్తిలో చెరువు పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి.కరీంనగర్ లో ఇకపై గల్లీగల్లీలో రోడ్లు నిర్మిస్తామని ప్రకటించిన బండి సంజయ్.అందరి సహకారంతో కరీంనగర్ రూపురేఖలు మార్చి అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వెల్లడి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహువు అయితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేతువు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివర్ణిం చారు. నువ్వు చావాలంటే నువ్వు చావాలంటూ ఒకరికొకరు పైకి తిట్టుకుంటూ ఇద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను చంపుకుతింటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంసహా కేసీఆర్ కుటుంబం చేసిన అవినితిని కప్పిపుచ్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని గత ఎన్నికల్లో చెప్పిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రూ.9 వేల కోట్లకే పరిమితమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ నిర్మాణాలపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కేసీఆర్ అవినీతి బయటపడాలంటే రూ.లక్ష కోట్ల కాళేశ్వరం నిర్మాణంపై విచారణ జరపాల్సి ఉందన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం కేసీఆర్ ను కాపాడాలనే ఉద్దేశంతోనే డిజైన్ లోపాలతో నిర్మించిన మేడగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై మాత్రమే సీబీఐ విచారణ కోరుతున్నారని చెప్పారు. రేవంత్ కు దమ్ముంటే లక్ష కోట్ల రూపాయల కాళేశ్వరం అవినీతిపై విచారణ కోరుతూ సీబీఐకి లేఖ రాయాలని సవాల్ విసిరారు. కరీంనగర్ లోని రేకుర్తి చెరువు సుందరీకరణ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి తదితరులు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, కేసీఆర్ లపై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే:కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అమ్రుత్ 2 పథకంలో భాగంగా 3 చెరువుల పునరుజ్జీవం కోసం 5 కోట్ల 82 లక్షల రూపాయల నిధులను కేంద్రం మంజూరు చేసింది. అందులో భాగంగా 1 కోటి 98 లక్షల రూపాయలతో రేకుర్తి చెరువు పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. డ్రైనేజీ నీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు రేకుర్తి చెరువును అందంగా తీర్చిదిద్ది కరీంనగర్ ప్రజలు కుటుంబాలతో కలిసి వచ్చి సేద తీరేలా మినీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా. దీంతోపాటు కరీంనగర్ గల్లీలోని రోడ్లను నిర్మించాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ లో గుంతలు పడ్డ అన్ని గల్లీల్లో రోడ్లను నిర్మిస్తాం. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకరినొకరు తిట్టుకుంటున్నారు. నువ్వు చావాలని ఒకరు, నేను చావాలని కోరుకుంటావా? అని ఇంకొకరు చావుల గురించి మాట్లాడుకుంటున్నారు. నిజానికి తెలంగాణకు పట్టిన శని కేసీఆర్, రేవంత్ రెడ్డి. వీళ్లిద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను సంపుకుతింటున్నారు. విషయాన్ని వక్రీకరించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. నిజానికి పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీలే తెలంగాణ బిల్లును వ్యతిరేకిస్తే..అడ్డుకుని తెలంగాణ బిల్లును ఆమోదించి సుష్మాస్వరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీలే కదా. ఆనాడు సోనియాగాంధీని బలిదేవత అని రేవంత్ రెడ్డే చెప్పారు కదా. అట్లాంటి వ్యక్తి కేబినెట్ లో మంత్రులుగా ఉన్న వాళ్లు బీజేపీని విమర్శించడం హాస్యాస్పదం.

# బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**గ్రామాల్లో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఏప్రిల్ 21**




మంగళవారం రోజున బోయినపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు,రికార్డులను సమగ్రంగా పరిశీలించి,కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా,పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి,చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై , అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను కఠినతరం చేయాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ సమగ్ర భద్రతను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తెలియని కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ్రాలను ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, వాహనదారులుకు హెల్మెట్ , సిట్‌బెల్ట్ వినియోగం , మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలు , మైనర్ డ్రైవింగ్ లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.స్టేషన్ పరిధిలో గంజాయి,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

# బూర్గంపహాడ్‌లో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు

**- కస్తూర్బా పాఠశాల పరిశీలన**

**- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్21(మీడియా టుడే):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం బూర్గంపహాడ్‌లో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, విద్యా కార్యక్రమాల అమలును సమీక్షించారు.పాఠశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్, డ్రాయింగ్ పోటీలను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించిన కలెక్టర్, ఇటువంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలపై వివరాలు తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌ను పరిశీలించి మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.



**పారదర్శకంగా, పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ - కలెక్టర్ అంకిత్.**
బూర్గంపహాడ్ వ్యవసాయ కమిటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించిన కలెక్టర్, మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమ శాతాన్ని తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. కొనుగోలు పురోగతి, పెండింగ్ ధాన్యం వివరాలను సమీక్షించి, సన్న మరియు దొడ్డు రకాల ధాన్యాల కొనుగోలుకు వేర్వేరు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.రైతులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్న కలెక్టర్, కేంద్రాల్లో లైటింగ్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని ఆదేశించారు. పి.ఆర్--126 రకం ధాన్యం నాణ్యతపై వచ్చిన సందేహాలపై పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి రైతు వద్ద ఉన్న చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు చేపట్టాలని, ఎవరూ నష్టపోకుండా ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

# శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షలు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 21 :**
కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న బిఏ, బీకాం, బీఎస్సీ, బిబిఏ ×× సెమిస్టర్ పరీక్షలు మంగళవారం 21 , ఏప్రిల్ 2026 ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరిగాయని యూనివర్సిటీ అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు పరీక్ష ఫీజు కట్టిన విద్యార్థుల సంఖ్య 13414 అని, పరీక్షకు హాజరైన వారి సంఖ్య 12757 అని , గైర్హాజరు అయిన వారు 655 అని , మాల్ ప్రాక్టీస్ లో దొరికిన వాళ్ళు ఇద్దరు అని శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా. డి.సురేష్ కుమార్ తెలిపారు



మీడియా టుడే

బుధవారం,ఏప్రిల్ 22, 2026

# కొనుగోలు కేంద్రాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నమొక్క జొన్న రైతులు

**పట్టించుకోనిపాలకులు.ప్రభుత్వం.**

**బి ఆర్ ఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య**



**నేలకొండపల్లి ఏప్రిల్ 21 మిడిల్ టుడే**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే సమయం వచ్చేసరికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేలకొండపల్లి మండల బిఆర్ ఎస్.పార్టీ అధ్యక్షుడు ఉన్నంబ్రహ్మయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నేలకొండపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అని ఆయనప్రశ్నించారు. నేలకొండపల్లి మండలంలో 32గ్రామపంచాయతీలు ఉంటే కేవలం ఒక్కమొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని బ్రహ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే నేలకొండపల్లి మండలంలో 500 ఎకరాలలో మొక్కజొన్న సాగు అవుతుందని ఆయన చెప్పారు. అధికారులు దానికి తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా కేవలం ఒక్కటే ఏర్పాటు చేయటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. ఒకటే కొనుగోడు కేంద్రం ఉండటం వలన నేలకొండ పని పరిసర ప్రాంతాలలో సాగు చేస్తున్న రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చిందని దీంతో ప్రైవేట్ వ్యాపారులు క్వింటాకు నాలుగు నుంచి 500 వరకు తక్కువగా కొనుగోడు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేలకొండపల్లి పరిసర ప్రాంతాలలోని గువ్వల గూడెం లో (620)అక్క జొన్నలు అమ్ముకోవడంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులు చెరువు మాదారం గ్రామంలో (637) ఎకరాలలో ముజ్జుగూడెం గ్రామంలో(720) ఎకరాలలో ఆచర్లగూడెం గ్రామంలో (220)ఎకరాలలో అనాసాగరం గ్రామంలో (190) ఎకరాలలో చందాపురంలో (140)ఎకరాలలో బోదుల బండ గ్రామంలో (250) ఎకరాలలో కోనాయిగూడెం గ్రామంలో (100) ఎకరాలలో నేలకొండపల్లి రెవిన్యూ పరిధిలో దాదాపు(150) ఎకరాలలో రైతులు మొక్కజొన్నను సాగు చేశారని బ్రహ్మయ్య చెప్పారు.ప్రభుత్వం వెంటనే ఈ గ్రామాల పరిధిలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైకంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని బ్రహ్మయ్య చెప్పారు.

# నకిలీ పత్రాలతో ఉద్యోగాలు పొందిన క్రీడాకారులు జైలుకే



**చిలుకూరు :-ఏప్రిల్ 21(మీడియా టుడే )**
క్రీడలు మరియు క్రీడాకోటాలో పొందే జాబుల విషయంలో జరుగుతున్న అవకతవకల మీద చాలా ఘాటుగా స్పందించిన జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు విజయ్ భాస్కర..చాలావరకు క్రీడలలో ముఖ్యంగా కబడ్డీ క్రీడలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ఒక్కొక్క కబడ్డీ క్రీడాకారుడికి రెండు మూడు డేట్ అఫ్ బర్త్ లు ఉంటున్నాయి, మరీ ఆశ్చర్యం ఏమిటి అంటే అసలైన స్పోర్ట్స్ కేటగిరీకి చెందిన వ్యక్తులకు కాకుండా నకిలీ సర్టిఫికెట్లు పొందిన వ్యక్తులకు క్రీడాకోటాలో ప్రభుత్వఉద్యోగాలు వస్తున్నాయి.ఇప్పటికే చాలావరకు రెండు సార్లు టెన్త్ చదివిన దొంగ డేట్ అఫ్ బర్తతో నేషనల్ ఆడిన సూర్యాపేట జిల్లా క్రీడాకారుల యొక్క డేటాని సమాచార హక్కు చట్టం ద్వారా మరియు వీలుగా ఉన్న అన్ని వనరుల ద్వారా సేకరించి పెట్టడం జరిగింది. అసలు ఆటగాళ్లు కాకుండా ఆటగాడిగా సర్టిఫికెట్ తెచ్చుకొని స్పోర్ట్స్ కోటాలో జాబులు పొందిన వారి డేటా మీద కూడా ఆర్టిఐ ద్వారా సమాచార సేకరణ చేస్తున్నాము. ప్రాణం పెట్టి ప్రాణంగా భావించి క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతుంటే దళారులు దొంగలు అందుకు మద్దతుగా కొన్ని ఆటల అసోసియేషన్లు దొంగ సర్టిఫికెట్లను అమ్ముకొని అసలైన క్రీడాకారులకు అన్యాయం చేస్తున్నారు. ఈ క్రమంలో అవినీతి చేసిన దొంగ డేట్ అఫ్ బర్తు కలిగిన అదేవిధంగా దొంగ జాబులు పొందిన అందరిని ఖచ్చితంగా జైలు కి పంపే వరకు రాజీ పడబోమని విజయ్ భాస్కర మీడియా తెలిపారు

# దాట్ల హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**-క్రమశిక్షణతో కూడిన విద్య మంచి భవిష్యత్ ను ఇస్తుంది- హెచ్ ఎమ్ కొమ్మవరపు కృష్ణయ్య**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎమ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటి వరకు చదివిన చదువు ఒక ఎత్తు అయితే ముందు చదవ బోయే చదువు ఒక ఎత్తు అని, క్రమ శిక్షణ, విలువలతో చదువుతే మంచి భవిష్యత్ బంగారం అవుతుందని, తద్వారా తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయులు సంతోషిస్తారని, మంచి చెడులను వివేకంతో గుర్తిస్తూ మంచి వారితో స్నేహం చేస్తే మంచి మార్గంలో వెళ్తారని,మీరు కలలు కన్న లక్ష్యం సాధిస్తారని వివరించారు. ఈ కార్యక్రమం లో పిల్లలు నృత్య ప్రదర్శనలతో అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రమేష్, సునీత, ప్రేమ్




కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి, రిషిత, పదవ తరగతి విద్యార్థులు, తొమ్మిదవ తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనతోనే సమగ్ర జనగణన

**ప్రజలు చురుకుగా పాల్గొనాలి: కలెక్టర్ మను చౌదరి**

**ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ప్రత్యేక వెబ్ పోర్టల్ ద్వారా సౌకర్యం**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,**
**మీడియా టుడే (ఏప్రిల్ 21):**
2027 జనాభా గణనలో భాగంగా స్వీయ-గణన (Self Enumeration) ప్రక్రియను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. ఏప్రిల్ 26, 2026 నుంచి మే 10, 2026 వరకు ప్రత్యేక వెబ్ పోర్టల్ ద్వారా ఈ సౌకర్యం అందుబాటులో ఉంచుతున్నట్లు ఒక ప్రకటన లో తెలిపారు.స్వీయ గణన అనేది జనగణనలో ఒక ముఖ్యమైన దశగా ఉండి, ఇందులో ప్రజలు తమ గృహ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి సమర్పించవచ్చని వివరించారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి సుమారు 15--20 నిమిషాలు పడుతుందని, విజయవంతంగా సమర్పించిన అనంతరం "ఎ" అక్షరంతో ప్రారంభమయ్యే ప్రత్యేక 11 అంకెల SE ID రూపొందుతుందని తెలిపారు.రాష్ట్రంలో మే 11, 2026 నుంచి జూన్ 9, 2026 వరకు గణనాధికారులు ఇంటింటికీ వెళ్లి గృహాల జాబితా మరియు గణన కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు. స్వీయ గణన పూర్తి చేసిన వారు తమ SE IDను గణనాధికారికి తెలియజేయాల్సి ఉంటుందని, ఆ ×ణ సరిపోలిన పక్షంలో నమోదు చేసిన వివరాలు నిర్ధారించి ఆమోదిస్తారని స్పష్టం చేశారు.

**స్వీయ గణన దశలు ఇలా...**
అధికారిక వెబ్‌సైట్‌లో లాగిన్: https://se.census.gov.in?
గృహ నమోదు (నమోదు తర్వాత పేరు మార్పు వీలు లేదు) భాష ఎంపిక, ఝూ ధృవీకరణ నివాస వివరాలు నమోదు, మ్యాప్‌లో గుర్తింపు ప్రశ్నావళి పూర్తి, డేటా సమీక్ష తుది సమర్పణ (డేటా లాక్) విజయవంతంగా సమర్పించిన తర్వాత SE ID జనరేషన్ ఫీల్డ్ ధృవీకరణ సమయంలో SE ID ఇవ్వడం తుది సమర్పణ రాష్ట్రం నిర్ణయించిన గడువులోగా చేయకపోతే స్వీయ గణన పూర్తి అయినట్లు పరిగణించబడదని కలెక్టర్ హెచ్చరించారు. స్వీయ గణన సౌకర్యంపై విస్తృత ప్రచారం కల్పించి, ప్రజల్లో అవగాహన పెంచేందుకు సంబంధిత అధికారిక మార్గాల ద్వారా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.

# వెల్కమ్ హోటల్‌లో గ్యాస్ పేలుడు

**- ఐదుగురు కార్మికులకు గాయాలు**

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి):**
కాగజ్‌నగర్, ఏప్రిల్ 21: పట్టణంలోని వెల్కమ్ హోటల్‌లో మంగళవారం ఉదయం జరిగిన గ్యాస్ పేలుడు సంఘటనలో ఐదుగురు హోటల్ కార్మికులు గాయపడ్డారు.వివరాల ప్రకారం, ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో హోటల్‌లో సాంబారు వేడి చేసే క్రమంలో ఇండియన్ గ్యాస్‌కు చెందిన కమర్షియల్ సిలిండర్ పైపు అకస్మాత్తుగా పేలి ముక్కలైంది. దీంతో మంటలు చెలరేగి అక్కడ పనిచేస్తున్న కార్మికులు మల్లయ్య, మొబీన్, సుభాష్, గౌస్, సురేష్‌లకు కాలిన గాయాలు అయ్యాయి.గాయపడిన వారిని వెంటనే స్థానికులు సమీపంలోని విజయ హాస్పిటల్‌కు తరలించారు. వీరిలో మల్లయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.సంఘటన విషయం తెలిసిన వెంటనే



రెవెన్యూ అధికారి ఇన్‌స్పెక్టర్ గోపాల్, రెవెన్యూ సిబ్బంది రషీద్, కాగజ్‌నగర్ టౌన్ సీఐ ప్రేమ్ కుమార్ తదితరులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్యాస్ పేలుడుకు గల కారణాలపై సిలిండర్‌ను స్వాధీనం చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనతో స్థానికంగా

# ఈనెల 23లోగా ఎస్సీ కార్పొరేషన్‌లో పాడి గేదెల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఇందిరా**



**జయశంకర్ భూపాలపల్లి**
**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21**
జిల్లాలోని ఎస్సి కులములకు చెందినవారు ఈనెల 23 లోగా పాడి గేదెల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఇందిరా తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపికైన అర్హులకు రెండు పాడి గేదలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే



**చిలుకూరు :-ఏప్రిల్ 21(మీడియా టుడే )**
సోమవారం రోజున కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ప్రారంభించడం జరిగింది వరి పండించే రైతులకు ప్రభుత్వం నుండి కనీస మద్దతు ధర 2400 అందించాలనే ఉద్దేశంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని తెలిపారు ఈ ప్రారంభోత్సవానికి మద్దతుగా ఆ మండలంలో ఉన్నటువంటి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మద్దతు ధర వస్తున్నందుకు వారి సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు . ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు మండల పార్టీ అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు,పిండ్రాంతి హనుమంతరావు,యాడవల్లి పుల్లారావు,గన్నా.అశోక్,షైక్ సొందు,సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య,వట్టికూటి నాగయ్య,భాస్కర విజయ్,ఎలుగూరి నరేష్,పుట్టపాక లక్ష్మీనారాయణ,మీసాల సుమంత్,కొండ నరేష్,నర్సిశీహారావు తదితరులు పాల్గొన్నారు

# గురుకుల కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**కళాశాల ప్రిన్సిపల్ పి.సుధాకృష్ణ**

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21:**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ 2026 -27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశానికి ఈనెల 6వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని హాసన్ పర్తి గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పి. సుధా కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల హాజరైన విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు సి.ఈ వృత్తి విద్యలు సైనిక కళాశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అంతేగాక జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ,ఎంఈసి, సీఈసీ, హెచ్ఈసి మొదలైన గ్రూపులలో ప్రవేశం పొందవచ్చు అని తెలిపారు.పూర్తి వివరాల కోసం సమీపంలోని గురుకుల కళాశాలలో సంప్రదించవచ్చని హసన్పర్తి ప్రిన్సిపల్ పి .సుధాకృష్ణ తెలిపారు.

# హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు వేగవంతం

**దోమల సమస్యపై చర్యలు ప్రారంభం**

**అధికారులు, ఏజెన్సీ బృందంతో తూర్పు భాగంలో పరిశీలన**

**దోమల బెడదపై స్థానికులు ఆందోళన**

**వారం రోజుల్లో చెరువు నీరు ఖాళీ చేసే పనులు ప్రారంభం**



**ఉప్పల్, ఏప్రిల్ 21 (మీడియా టుడే ప్రతినిధి):**
హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులలో భాగంగా మంగళవారం రోజు హైడ్రా అధికారులు మరియు సుందరీకరణ ఏజెన్సీ అధికారి యూనస్ తమ సిబ్బందితో కలిసి చెరువు తూర్పు భాగం ఇందిరానగర్ వైపు పర్యటించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ చెరువులో గుర్రపు డెక్కన్ పూర్తిగా పేరుకుపోవడంతో విపరీతమైన దోమలు పెరిగి నాచారం ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యను దృష్టిలో ఉంచుకుని వెంటనే చెరువులోని నీటిని ఖాళీ చేయాలని అధికారులను కోరారు.దీనిపై స్పందించిన అధికారులు మరో వారం రోజుల్లో చెరువు ఖాళీ చేసే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కట్ల బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంతో పఠన సామర్థ్యంలో గణనీయమైన పురోగతి.**

**-వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో ప్రత్యేక పాఠ్యసామగ్రి.**

**-ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూగత ఆరు నెలలుగా జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం వల్ల విద్యార్థుల పఠన సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు స్వతంత్ర సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైందని తెలిపారు. ఈ పురోగతిపై వారు సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే పఠన సామర్థ్యం అత్యంత కీలకమని భావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ నిర్వహించామని, వారానికి ఒకసారి అంచనాలు నిర్వహిస్తూ, ఫలితాల ఆధారంగా వ్యూహాలను మారుస్తూ ముందుకు తీసుకెళ్లామని అన్నారు.విద్యార్థుల స్థాయిని బట్టి ప్రత్యేక పాఠ్య సామగ్రిని రూపొందించా మని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి వారికి వేర్వేరు విధానాలు అమలు చేశామని తెలిపారు.ఏఐ సాంకేతికతతో ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేసి, ఉపాధ్యాయులపై అంచనాల భారం లేకుండా సులభంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేయగలిగే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆనంద దాయకంగా రూపొందించడంతో పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారని పేర్కొన్నారు.డిసెంబర్ నెల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులకు, వెనుకబడిన విద్యార్థులకు వేర్వేరు పాఠ్య సామగ్రిని అందించామని, రోజూ పాఠశాల సమయాల్లోనే సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి రోజు ఉపాధ్యాయుల,విద్యార్థుల కార్యకలాపాలు, కథల పఠనం వంటి అంశాలతో సమగ్ర ప్రణాళికను అమలు చేశామని వివరించారు. అక్షరాలు, పదాలు, వాక్యాలు అనే మూడు స్థాయిలలో విద్యార్థుల పఠన సామర్థ్యాల అంచనా నిర్వహించామని తెలిపారు. అక్టోబర్‌లో కార్యక్రమం ప్రారంభించినప్పుడు సుమారు 55 శాతం విద్యార్థులు అక్షర స్థాయిలో, 34 శాతం పదాల స్థాయిలో, 11 శాతం వాక్య స్థాయిలో ఉన్నారని చెప్పారు. 21 వారాల కృషి ఫలితంగా ప్రస్తుతం 29 వేల మంది విద్యార్థుల్లో 85 శాతం మంది వాక్యాలు చదవ గలుగుతున్నారని, మొత్తం 21,309 మంది విద్యార్థులు వాక్య పఠనంలో నైపుణ్యం సాధించారని తెలిపారు.పిల్లలు సహజంగానే ఆసక్తి కలిగినవారని, వారికి పఠనంపై నమ్మకం పెరిగితే వారు మరింత జ్ఞానం స్వయంగా సంపాదించ గలరని అన్నారు. జిల్లాలోని పలు శాఖల అధికారులు కూడా పాఠశాలలను సందర్శించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, వెనుకబడిన మండలాలు, క్లస్టర్లలో మెరుగుదలకు సహకరించారని తెలిపారు.ఎన్నికలు, దసరా సెలవులు వంటి అనేక అంతరాయాలు వచ్చినప్పటికీ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించా మని, అందువల్లే మంచి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. ప్రతి బుధవారం అంచనా ఫలితాలను విశ్లేషిస్తూ, నిరంతర కృషితో 11 శాతం నుంచి 85 శాతం వరకు సాధించిన ఈ ప్రయాణం ఒక్క రోజులో సాధ్యంకాలేదని, ప్రతి వారం మెరుగుదల సాధించామని తెలిపారు.ఈ విజయానికి ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. తాను యూపిఎస్సి సన్నద్ధతలో ఉన్న సమయంలో అజర్ నివేదికల్లో 5వ తరగతి విద్యార్థుల్లో 55 శాతం మంది 2వ తరగతి పుస్తకాలు కూడా చదవలేరని పేర్కొనబడిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఖమ్మం జిల్లాలో ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని అన్నారు.ఫిబ్రవరి 2026లో రాజజు=ు బృందం విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని అంచనా వేసిందని తెలిపారు. ఇదే సమయంలో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ డేటా కూడా ఇదే స్థాయిలో ఉందని, డేటాలో ఎలాంటి వ్యత్యాసం లేకపోవడం ఈ కార్యక్రమం సమర్థతను నిరూపిస్తుందని తెలిపారు.మంచి పఠన నైపుణ్యాలు ఉండటం వల్ల విద్యార్థులు ఇతర విషయాలను సులభంగా అర్థం చేసుకుని విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించు కుంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో పద పఠనం సగటు 29 శాతం కాగా, ఖమ్మం జిల్లాలో 53 శాతం ఉందని, వాక్య పఠనం రాష్ట్రంలో 32 శాతం కాగా, ఖమ్మంలో 52 శాతం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం గణితం వంటి ఇతర విషయాలలో కూడా విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో సహాయపడుతోందని అన్నారు.ఇప్పటికే విద్యార్థులకు ఒక గొప్ప నైపుణ్యాన్ని అందించామని, రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం విద్యార్థులు వాక్యాలు చదవగలిగే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. తదుపరి దశలో విద్యార్థుల పఠన వేగాన్ని పెంపొందించడం, అర్థ గ్రహణ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. నిమిషానికి 30, 40, 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను నిర్ధేశించి పని చేయాలని తెలిపారు.రాబోయే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఈ రోజు సివిల్ సర్వీసెస్ డే కావడం, ఇదే రోజు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విజయోత్సవాన్ని జరుపుకోవడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, జిల్లా యంత్రాంగం అందరూ ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. గత ఆరు నెలల్లో 75 శాతం మేర పఠన సామర్థ్యంలో వృద్ధి సాధించడం విశేషమని పేర్కొన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విద్యార్థుల పాఠన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేసి ప్రతి విద్యార్థికి ఉపయోగపడేలా చేయాలని సూచించారు.అనంతరం ఈసిఆర్ అమలులో ఉత్తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు మెమోంటోలు అందజేసి, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, సాంస్కృతిక సారథి కళాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతికత హక్కు మంత్రి తుమ్మలకు లేదు

## ఎంపీ వద్దు రాజు రవిచంద్ర హెచ్చరిక



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 19వతేదీన ఖమ్మంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ప్రజలకిచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నించారు .రైతు రుణమాఫీ నూటికి నూరు శాతం ఎక్కడ అమలయిందో నిరూపించాల్సిందిగా మంత్రి తుమ్మలకు సవాల్ విసిరారు.మొక్కజొన్న పంటను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు,కష్టాల గురించి ఆవేదన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం ఎమ్మెల్సీ,పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హరీష్ రావు ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానం చెప్పలేక ఇష్టారీతిన అవాకులు చెవాకులు మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసు విషయంలో న్యాయ కోవిదులను కలిసేందుకు సోమవారం నేను, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఢిల్లీకి వెళ్లడం జరిగింది. మేము వేరే ఎవరినో కలిసేందుకు వెళ్ళినట్లుగా తుమ్మల నిరాధారమైన ఆరోపణలు చేశారు. వాస్తవాలను తెలుసుకోకుండా మంత్రి తోచిన విధంగా వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న . హరీష్ రావు ఖమ్మం జిల్లాకు రావడమే తప్పు అన్నట్లుగా,వరదలు వచ్చినప్పుడు ప్రజలకు సాయం చేసేందుకు,అండగా నిలబడేందుకు వచ్చినప్పుడు రాళ్లు వేయించారు.హరీష్ రావు ఖమ్మం వస్తే తుమ్మల, అనుచరులు భయపడిపోతున్నారు .వచ్చినప్పుడల్లా అడ్డుపడుతున్నారు, ఇబ్బందులు పెడుతున్నారు. హరీష్ రావు పోటీ చేసిన ప్రతిసారి భారీ ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అదే తుమ్మల ఎన్నో సార్లు ఓటమి చవిచూశారు. హరీష్ రావును విమర్శించే నైతిక హక్కు నాగేశ్వరరావుకు లేదు. హరీష్ రావు పై చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్న, మంత్రిగా ఖమ్మం జిల్లాకు ఒరగబెట్టిందేమీ లేదు. పంజాబ్,ఢిల్లీ,కేరళ ముఖ్యమంత్రులను కేసీఆర్ ఖమ్మంకు ఆహ్వానించి సభ పెడితే అందులో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనుల గురించి తుమ్మల మాట్లాడారు,అప్పుడే అది మర్చిపోతే ఎట్ల?అదే సభలో అడిగిందే తడువుగా కేసీఆర్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన 180 కోట్లు మంజూరు చేశారు. జగిత్యాలలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగాన్ని లక్షలమంది వీక్షించారు. ఆ సభను నీరుకార్చాలనే కుయుక్తితో మంత్రులు నాగేశ్వరరావు, లక్ష్మణ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు నోటికొచ్చినట్టుగా మాట్లాడారు. ప్రధాన ప్రతిక్షంగా ప్రజల పక్షాన బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే, పాలకులు బురదజల్లుతున్నారు,భూతుల పంచాగం విప్పుతున్నారు. రైతన్నలను రుణాలను 49 వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తామని మొదట చెప్పి,చివరకు కేవలం 23 వేల కోట్లు మాత్రమే చేశారు. రైతుభరోసా సాయం సక్రమంగా లేదు,వడ్లు,ధాన్యం కొనుగోలు పూర్తిగా నిలిచిపోయింది,పంటలకు బోనస్ అందడం లేదు,కరెంట్,యూరియా సరఫరా సక్రమంగా లేదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో కూడా పలుమార్లు విద్యుత్ కోతలు తలెత్తుతున్నాయి .సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ మానస పుత్రిక,దాని ద్వారా గోదావరి నీళ్లను పాలేరులో కలపాలని ప్రణాళిక సిద్ధం చేస్తే,ఇప్పుడది మంత్రి తుమ్మల వల్ల ఆగిపోయింది . కేసీఆర్ ముందు చూపుతో భక్త రామదాసు పథకం ద్వారా తిరుమలాయపాలెంకు నీళ్లు వస్తే,వాటిని తలపై పోసుకుని ఇప్పుడు నా జన్మ ధన్యమైనదని నాగేశ్వరరావు చెప్పడం నిజం కాదా?ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీలు మూతపడే పరిస్థితులు తలెత్తాయి,విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. బీఆర్ఎస్ పాలనలో రూ.8లక్షల కోట్ల అప్పులు చేశారనడం పచ్చి అబద్ధం, కేంద్ర ఆర్థిక నిర్మలా సీతారామన్ పార్లమెంట్ సాక్షిగా రూ. 2 లక్షల 90వేల కోట్ల అప్పులు మాత్రమే చేశారని ప్రకటించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఇందుకు రాష్ట్ర ప్రజలకు సమాధానమివ్వాలి. మంత్రి నాగేశ్వరరావు గెల్చిన ఖమ్మం నియోజకవర్గానికి చేసిన మేలు ఏమి లేదు. పామాయిల్ తోటల గురించి మాట్లాడే మంత్రి తుమ్మల, వాటిని సాగు చేసే రైతుల కష్టాలను పట్టించుకోలే, వారి సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరుతూ నేను రైతులను వెంట తీసుకుని ఢిల్లీలో మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశాను. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా కుంటుపడిపోయింది. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన 432 హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు జరుగట్లేదు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు సాధించి పెట్టిన తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు పదవులు అనుభవిస్తున్నారు. వారిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు,ఇంకోసారి అవాకులు చవాకులు పేలితే తెలంగాణ ప్రజలు సహించరు కాక సహించరు ఖబడ్దార్.

# ఉపాధి హామీ పనుల్లో నాణ్యత తప్పనిసరి: కలెక్టర్ హరిత



కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి):

కాగజ్‌నగర్, ఏప్రిల్ 21: కాగజ్నగర్ మండలంలోని కోయవాగు గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ హరిత మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇంకుడు గుంటల తవ్వకాలను స్వయంగా పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సిర్పూర్ పేపర్ మిల్స్‌లో క్లోరిన్ లీకేజీపై మాక్ డ్రిల్



**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి)**

కాగజ్‌నగర్, ఏప్రిల్ 21: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కాగజ్‌నగర్‌లోని సిర్పూర్ పేపర్ మిల్స్‌లో క్లోరిన్ లీకేజీ నియంత్రణపై మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ హరిత పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రమాద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ స్పందన చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. క్లోరిన్ లీకేజీ వంటి ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధానాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగి అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకుమారి నేతృత్వంలో ఈ మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించబడింది

# భద్రగిరి మార్ట్‌కు ప్రశంసలు

## - ఐటిడీఏ పీఓ రాహుల్‌కు అభినందనలు




**భద్రాచలం,ఏప్రిల్21(మీడియా టుడే):**

భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్‌పై ప్రశంసల వెల్లువ కురుస్తోంది. ఈ మార్ట్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్‌కు సీనియర్ ఐఏఎస్ అధికారి శాంతి కుమారి అభినందనలు తెలిపారు.డాక్టర్ ఎం.సి.ఆర్ హెచ్.ఆర్.డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్‌పర్సన్ మరియు డైరెక్టర్ జనరల్ శాంతి కుమారి రాహుల్‌కు ప్రశంసా పత్రం పంపిస్తూ భద్రగిరి మార్ట్ చేస్తున్న కృషిని మెచ్చుకున్నారు. గిరిజన ఉత్పత్తులకు విలువ జోడించి, బ్రాండింగ్ కల్పించి మార్కెట్ సౌకర్యాలు కల్పించడం అభినందనీయం అని పేర్కొన్నారు.ఈ ప్రయత్నం గిరిజన వర్గాల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వారి ఉత్పత్తులను విస్తృత మార్కెట్‌లతో అనుసంధానించి సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. సమగ్ర అభివృద్ధికి భద్రగిరి మార్ట్ కీలకంగా నిలుస్తుందని ప్రశంసా పత్రంలో పేర్కొన్నారు.

# పీపీఆర్ మెమోరియల్ లైబ్రరీలో చదివి ఇంటర్‌లో స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానం

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి)**



కాగజ్‌నగర్, ఏప్రిల్ 21: కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన గోమాస్ శ్రీతేజ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 994 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటింది .పట్టణంలోని సర్సిల్క్ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీశ్ బాబు శ్రీతేజను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.తీరందాస్ బస్తికి చెందిన గోమాస్ విజయ్ కుమార్ – శ్రీవంత దంపతుల కుమార్తె అయిన శ్రీతేజ, కాగజ్‌నగర్‌లోని వివేకానంద జూనియర్ కళాశాలలో చదువుతూ ఈ ఘనత సాధించింది. అలాగే పట్టణంలోని పీపీఆర్ మెమోరియల్ లైబ్రరీలో చదివి స్టేట్ మూడవ ర్యాంక్ సాధించడం విశేషం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీతేజ కష్టపడి చదివి పట్టణానికి పేరు తెచ్చిందని కొనియాడారు. ఆమె ఉన్నత చదువులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

# హెచ్‌పివి వాక్సిన్ పూర్తిగా సురక్షితం ఎలాంటి అపోహల వద్దు

## మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్



**కుల్కచర్ల, ఏప్రిల్21,( మీడియా టుడే)**

:హెచ్ పి వి వాక్సిన్ పూర్తిగా సురక్షితశీ ఎలాంటి అపోహల వద్దు అని మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు.మంగళవారంనాడు మండల కేంద్రము లోని కేజీబివి పాఠశాలలో 18 మంది విద్యార్థులకు వాక్సిన్‌వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.14-15 సంవత్సరాల అమ్మాయిలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి.గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పి వి వాక్సిన్ పూర్తిగా సురక్షితం ఎలాంటి అపోహలు చెందరాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య ,ఎంఎన్ఎస్ సుజాత ,స్టాఫ్ నర్స్ సాజన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయాల్లో తాగునీటి సదుపాయం కల్పించాలి: సిపిఎం నాయకుడు ముంజం ఆనంద్ కుమార్



**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి): ఏప్రిల్ 21:** మండుతున్న ఎండల తీవ్రతలో ప్రజలు ప్రభుత్వ కార్యాల యాలకు వెళ్లిన సందర్భంలో కనీసం తాగునీరు కూడా అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్ అన్నారు.ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలే నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమని విమర్శించారు. మండుతున్న ఎండల్లో పని నిమిత్తం కార్యాలయాలకు వచ్చే సాధారణ ప్రజలు, వృద్ధులు, మహిళలకు తాగునీరు అందకపోవడం పాలన వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.జిల్లాలోని అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం, ముఖ్యంగా తాగునీటి వంటి ప్రాథమిక అవసరాన్ని కూడా పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా వ్యవహరించడం అసహ్యకరమని మండిపడ్డారు.అందువల్ల జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయం ముందు వెంటనే చల్లని తాగునీటి సదుపాయం కల్పించాలని, అవసరమైన చోట వాటర్ కూలర్లు, నీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మిషన్ భగీరథ నీటీ సరఫరాలో ఇబ్బందులు రావద్దు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, రుద్రవరం ఇన్ టెక్ వెల్ పరిశీలన**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 21**

వేసవి కాలం నేపథ్యంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల పరిధిలో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఇబ్బందులు రాకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, రుద్రవరం లోని ఇన్ టెక్ వెల్ ను క్షేత్రస్థాయిలో మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంత్రాల మరమ్మత్తు ఉంటే త్వరితగతిన చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నీటి పారుదల, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో ప్రాజెక్ట్ లలో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.పరిశీలన లో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీర్లు అన్వర్, సుమలత, డీఈ రాము తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో ఐసీయూ ప్రారంభం

## - వైద్య సేవల విస్తరణపై ఎమ్మెల్యే హరీశ్ బాబు.



**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా (మీడియా టుడే ప్రతినిధి):**

కాగజ్‌నగర్, ఏప్రిల్ 21: కాగజ్‌నగర్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (డీఐఎల్) సహకారంతో ఏర్పాటు చేసిన 15 పడకల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ)ను సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీశ్ బాబు ప్రారంభించారు. అలాగే ఆసుపత్రికి 10 కొత్త స్ట్రెచర్ బెడ్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ఆరు నెలల్లో కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రి వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రోజుకు సుమారు 300 మంది అవుట్‌పేషెంట్లు, 20 మంది ఇన్‌పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతినెలా కనీసం 50 నార్మల్ డెలివరీలు నిర్వహిస్తున్నారని, వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ కాయకల్ప పథకం కింద ఈ ఆసుపత్రి ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయని, అందుకోసం వైద్యులు మరియు సిబ్బంది మరింత కృషి చేయాలని కోరారు. 100 పడకల కొత్త ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణం శరవేగంగా కొనసాగుతోందని, త్వరలోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అదేవిధంగా, కాగజ్‌నగర్‌లో ఇప్పటికే 5 పడకల డయాలసిస్ కేంద్రం ఉన్నదని, తన ప్రయత్నాల ఫలితంగా అదనంగా కాగజ్‌నగర్‌లో 5, సిర్పూర్‌లో 5, కౌటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5, బెజ్జూర్ సామాజిక ఆసుపత్రిలో 5 డయాలసిస్ పడకలు మంజూరయ్యాయని తెలిపారు. దీంతో నియోజకవర్గంలోని కిడ్నీ రోగులకు మెరుగైన చికిత్స అందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ షాహిద్ సుల్తానా, కౌన్సిలర్లు గజ్జి స్వాతి సాయి, గజ్జల లావణ్య లక్ష్మణ్, డీసీహెచ్ఎస్ డా. అవినాష్, ఆర్ఎంఓ డా. శ్రీధర్ బాబు, ఫిజీషియన్ డా. అరుణ్ కుమార్, అనస్థీషియా నిపుణుడు డా. హర్షవర్ధన్, గైనకాలజిస్ట్ డా. అరుణ, ఫిజియోథెరపిస్ట్ డా. రతన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**కొనుగోలు కేంద్రలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి**

**రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం.సేకరణ లక్ష్యం - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**కోదాడ, ఏప్రిల్ 21 (మీడియా టుడే)-:**

జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.. మంగళవారం కోదాడ మండలం తమ్మర బండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందన్న అంచనా మేరకు జిల్లా వ్యాప్తంగా 340కి పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 25వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సోమవారం ఒక్కరోజే 8900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. గతంలో రోజుకు 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుండగా వరి కోతలు ఎక్కువ కావడంతో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసె లా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని మౌళిక వసతులతో పాటు తేమ కొలిచే యంత్రలు, టార్పలిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. లోడింగ్ చేసిన ధాన్యాన్ని మిల్లులలో వేగంగా అన్ లోడింగ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలను వచ్చేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. కొనుగోలుకు అనుగుణంగా లారీలను ఏర్పాటు చేయాలని, అవసరం అయితే లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం సమయంలోనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని, అదే విదంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమములు ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులు చక్కగా చదువుకొని తాము అనుకున్న రంగాల్లో రాణించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపునిచ్చారు



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి ఏప్రిల్ 21**

జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల రెండో రోజు మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొనారు ఈ సందర్భంగా మాట్లాడాతూ చదువుతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరు కోవచ్చని విద్యార్థులు చక్కగా చదువుకొని తాము అను కున్న రంగాల్లో రాణించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో సంక్షేమ వారోత్సవాలను ఘనంగా నిర్వహి స్తోందన్నారు విద్యార్థి దశలో చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధిస్తే వారి భావి జీవితమంతా సంతోషంగా ఉంటుందన్నారు. చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు రాణించి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు నృత్య నాటక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను అభినందించారు. బాల్యవివాహాలు వంటి సామాజిక రుగ్మతలను నివారించేందుకు విద్యార్థులు తమ వంతుగా కృషి చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో ఉండే సమస్యల పరిష్కారానికి ఈ వారోత్సవాల సందర్భంగా చేపట్టబోయే పనులకు సంబంధించిన ప్రతిపాదనలు చేయాలన్నారు. వసతి గృహ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు వసతి గృహ వార్డెన్ లు వారం పాటు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు వారోత్సవాల్లో భాగంగా వివిధ అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు అధికారులతో కలిసి కలెక్టర్ బహుమతులను అందజేశారు అంతకుముందు పలువురు విద్యార్థులు చేసిన నృత్య నాటిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి అనంతరం కలెక్టర్ ఇతర అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వంటగదిని స్టోర్ రూమ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా ప్రత్యేక అధికారి నూకరాజు గద్వాల తహసిల్దార్ హరికృష్ణ స్థానిక కౌన్సిలర్ వేదవతి మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ నాగరాజు ఇతర అధికారులు వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల తలంబ్రాల పంపిణీ ప్రారంభించిన రామకోటి రామరాజు

**సిరి ఎన్ క్లేవ్ భక్తులకు తలంబ్రాలు అందజేత**

**ముత్యాల తలంబ్రాలు అందుకోవడం అదృష్టమన్న భక్తులు**

**రామకోటి రామరాజును సన్మానించిన సిరి ఎన్ క్లేవ్ భక్తులు**



**మీడియా టుడే గజ్వేల్ ఏప్రిల్ 21**

భద్రాచల సీతారాముల కల్యానానికి గోటి తలంబ్రాలు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని సిరి ఎంక్లేవ్ కాలని భక్తులకు అందించారు. తిరికి వారికి భద్రాచల కల్యాణ ముత్యాల తలంబ్రాలు విశిష్టత. వాటి పవిత్రత తెలియజేసి మంగళవారం నాడు అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 300కిలోల గోటి తలంబ్రాలు ఓలిపించి అందించామన్నారు. అలాగే 100కిలోల ముత్యాల తలంబ్రాలు భక్తుల కోసం భద్రాచలం నుండి తీసుకొచ్చానన్నారు. ఈ కోటి తలంబ్రాల దీక్షలో గ్రామ,గ్రామాన పాల్గొన్న లక్షల మందికి అందిస్తామన్నారు. సిరి ఎంక్లేవ్ భక్తులు పెద్ద ఎత్తుల గోటి తలంబ్రాలు భద్రాచలం అందించారని తిరిగి వారందరికీ ముత్యాల తలంబ్రాలు అందిస్తామని తెలిపారు. భక్తులు మాట్లాడుతూ భద్రాచలం మేము వెళ్ళలేకున్న మా గోటి తలంబ్రాలు వెళ్లాయి.మళ్ళీ తిరికి రామకోటియి రామరాజు ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు . రామకోటి రామరాజు రామభక్తికి గాను సిరి ఎంక్లేవ్ మహిళ భక్తులు ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం మాకు ఇలాంటి అవకాన్ని ఇవ్వాలని రామకోటి రామరాజును కోరారు.

## అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే గోడపత్రికలు విడుదల




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 21**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 22న అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే పురస్కరించుకుని ఉదయం 8.00 గంటల నుంచి 8.30 గంటల మధ్య విద్యార్థులు, యువతకు గద్వాల ప్రాక్టీసింగ్ హై స్కూల్ నుంచి సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు తెలిపారు. సైకిల్ ర్యాలీకి సంబంధించిన గోడ పత్రికలను మంగళవారం తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాలీ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, కాలుష్య నియంత్రణలో భాగంగా సైక్లింగ్ వంటి పర్యావరణ హిత మార్గాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అంతకుముందు గద్వాల ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల వద్ద జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి ఉపాధ్యాయులతో కలిసి గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీసి జిల్లా సమన్వయకర్త శ్రీధర్, ఋషి రాజు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే

# సమ్మెకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
అనేక సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికుల శ్రమతో వేలకోట్ల రూపాయలతో నిర్మితమైన సంస్థను ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే దివాలు తీయించే కుట్ర చర్యలకు పాల్పడుతున్నారు, ఆర్టీసీని అన్యా( కాంతం చేసే పరిస్థితిని పాలకులు తీసుకొచ్చారు దీంతో ఆర్టీసీ కార్మికులు వారిపై ఆధారపడిన వేలాది కుటుంబాలు భయాం దోళనలో ఉన్నాయి ఆర్టీసీలో కొంతకాలం నుండి పర్మినెంట్ ఉద్యోగాలు కూడా లేవు ఆర్టీసీలో ప్రైవేటు బస్సులు అద్దెకు తీసుకొని ఆర్టీసీ రక్షణ కోసం కొత్త బస్సుల్ని తీసుకురాకుండా నిర్లక్ష్యం వహిస్తూ సంస్థను క్రమం క్రమంగా నిర్వీర్యం చేసే చర్యలకు గత ప్రభుత్వం లాగానేఇప్పుడున్న ప్రభుత్వం కూడా పాతదారిలోనే నడుస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ లోకి ఇతర రాష్ట్రాల నుండి డ్రైవర్లని రిక్రూట్మెంట్ చేసుకుంటున్నారు ఇది దారుణమైన పరిస్థితి ఇక్కడ వారికి కొత్త రిక్రూట్మెంట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, కార్మికులకు, ఆర్టీసీకి రక్షణ దొరికిద్దని ఎంతో ఆశపడ్డ కార్మికులకు నిరాశ మిగిలింది కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఆర్టీసీ కార్మికులకు అనేక హామీలు ఇచ్చారు ఆ హామీలను నేడు అమలు చేయమని కార్మికులు న్యాయబద్ధంగా డిమాండ్ చేస్తున్నారు ఈ రెండున్నర సంవత్సరాల నుండి ఆర్టీసీ రక్షణ కొరకు ఈ ప్రభుత్వ ఎటువంటి చర్యలు తీసుకోలేదు వాళ్ల పిఆర్సి విషయంలో కానీ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే విషయం కానీ పట్టించుకోవడం లేదు క్రమంగా ఆర్టీసీని ప్రవేట్ పరం చేయడానికి,ఏజెన్సీలకి కట్టబెట్టే విధంగా పాలసీలను తయారు చేస్తున్నారు ప్రజా పాలన అంటే ప్రజలకు కార్మికులకు మేలు చేసే విధంగా ఉండాలే కానీ కంపెనీలకు కార్పొరేటర్లకు మేలు చేసే విధంగా ఉండకూడదు తక్షణం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం అర్ధరాత్రి నుండి జరగబోయే ఆర్టీసీ సమ్మెకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది

# బాల్యవివాహాలపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా సంక్షేమ అధికారి డా. భాస్కర్

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి): ఆసిఫాబాద్,** ఏప్రిల్ 21: అక్షయ తృతీయ సందర్భంగా పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో బాల్యవివాహాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి డా. భాస్కర్ సూచించారు. మంగళవారం జనకాపూర్‌లోని బాల రక్ష భవన్‌లో జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ అధ్యక్షతన నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, బాల రక్ష భవన్ సిబ్బంది, షూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. భాస్కర్ మాట్లాడుతూ, అక్షయ తృతీయ శుభ ముహూర్తాల సమయంలో బాల్యవివాహాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున సంబంధిత అధికారులు తమ ప్రాజెక్టు పరిధిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో రహస్య సమాచార సేకరణతో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని పెంచాలని అన్నారు. అదేవిధంగా, బాల్యవివాహాల వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, బాలల మానసిక మరియు శారీరక ఆరోగ్యంపై పడే ప్రతికూల ప్రభావాలపై



ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేసి సమగ్రంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పెంటు బాయి, లైలా, షూర్ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త బండి సంతోష్ కుమార్, బాల రక్ష భవన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు




**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి):**
కాగజ్‌నగర్, ఏప్రిల్ 21: కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రవేశాల కోసం జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ ప్రవేశాల సందర్భంగా ఎదుర్కొనే సాంకేతిక సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సహాయక కేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన మార్గదర్శకత్వం కోసం కళాశాలలోని హెల్ప్‌డెస్క్ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. డిగ్రీ ప్రవేశాల సంబంధిత వివరాల కోసం విద్యార్థులు 7013607011, 9440194179 నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# జిల్లాలో ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చెయ్యాలని ఈ ఆర్ఓ లకు ఆదేశాలు

### -జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 21 :**
మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ గూర్చి ఈఆర్ఓ లతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో నియోజకవర్గాల వారీగా దాదాపు సిద్దిపేట 53 వేలు, గజ్వేల్ 33 వేలు, దుబ్బాక 21 వేలు, హుస్నాబాద్ 18 వేలు ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పెండింగ్ ఉన్నందున వాటిని పూర్తి పారదర్శకంగా మ్యాపింగ్ చెయ్యాలని ఆదేశించారు. మ్యాపింగ్ కానీ ఓటరు వద్దకు వెళ్ళి ఆయా మండలం వారిగా ఏఈఆర్ఓ వెరిఫై చేసేలా చర్యలు తీసుకోవాలి. బిఎల్ఓ, సూపర్ వైజర్, జీపిఓ, ఏఈఆర్ఓ లచే అందరితో ఆయా నియోజకవర్గాల ఈఆర్ఓ డోర్ టు డోర్ వెరిఫై మ్యాపింగ్ జరిగేలా గతంలో వారి నివాసం ప్రస్తుతం ఎక్కడున్నారో వెరిఫై వెరిఫై చేసేలా సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో ఎస్ ఎచ్ జీ మహిళలను సైతం ఓటరు వెరిఫై చెయ్యడం లో భాగస్వామ్యం చెయ్యాలి. అర్బన్ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ కోసం ఒక టీం ను వేసి ఒక ప్రణాళిక ప్రకారం యాక్షన్ ప్లాన్ తయారు చేసి మ్యాపింగ్ చెయ్యాలని ఆదేశించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ వారు బిఎల్ఓ ల వారిగా పార్టీ ఏజెంట్లను నియమించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి పెండింగ్ అప్లికేషన్స్ డిస్పోజల్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రజల్లో వ్యతిరేకత భావం పెరుగుతుంది

### మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21**
.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. రేవంత్ రెడ్డి "యాక్సిడెంటల్ ముఖ్యమంత్రి" అంటూ వ్యాఖ్యానించిన ఆయన, ప్రజల ఆశీస్సులతో కాకుండా పరిస్థితుల వలన ఆ పదవికి చేరుకున్నారని అన్నారు. అందరూ ఆయనలా "తొక్కుకుంటూ" ఎదగలేరని వ్యాఖ్యానించారు .సీఎం నిర్వహిస్తున్న సభలు ప్రజా ధనం వృథా చేయడమే తప్ప ప్రజలకు ఉపయోగం లేదని ఆరోపించారు. మళ్లీ నేనే ముఖ్యమంత్రి అవుతానని చెప్పడం సరైంది కాదని, ఆ నిర్ణయం ప్రజలదేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలవుతుందని,కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి డిపాజిట్ కూడా కోల్పోతారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణలో సాగు, త్రాగునీటి అవసరాలను తీర్చే గొప్ప ప్రాజెక్ట్ అని ప్రతి ఒక్కరికీ తెలుసని, అయితే ప్రస్తుత ప్రభుత్వం విచారణల పేరుతో ఆలస్యం చేసి ప్రాజెక్ట్ పునరుద్ధరణ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ప్రభుత్వ వైఖరిని గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన తీర్పు ఇస్తారని గండ్ర వెంకట రమణ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు కటకం జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంకేతిక వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు పెంపు

**-జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మి**

**-పదవ తరగతి తర్వాత సంప్రదాయ కోర్సులకు పరిమితం కాకూడదు.**

**-చేనేత రంగంలో ఆధునిక సాంకేతికతతో విస్తృత అవకాశాలు.**

**-తక్కువ ఫీజుతో నాణ్యమైన శిక్షణ -- స్టైఫండ్ సౌకర్యం.**

**-డిప్లొమా కోర్సులో ప్రవేశాలకు విద్యార్థులు ముందుకు రావాలి.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
పదవ తరగతి తర్వాత విద్యార్థులు కేవలం సంప్రదాయ కోర్సులకే పరిమితం కాకుండా, ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే సాంకేతిక వృత్తి విద్యను ఎంచుకోవాలని హన్మకొండ జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐహెచ్ఐటీ ), హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయ లక్ష్మి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో చేనేత రంగం ఫ్యాషన్ డిజైనింగ్, టెక్స్టైల్ కెమిస్ట్రీ వంటి అత్యాధునిక సాంకేతికతతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ ఉ టెక్స్టైల్ టెక్నాలజీ (డి ఎచ్ టి టి ) కోర్సులో ప్రవేశానికి ఉన్న అవకాశాలను విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. మగ్గం నేయడమే కాకుండా క్యాడ్ (కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్), స్మార్ట్ గార్మెంట్స్ తయారీలో అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందుబాటులో ఉంటుందని తెలిపారు. కోర్సు చదువుతున్న కాలంలో విద్యార్థులకు నెలకు రూ. 2,500/- స్టైఫండ్, చేనేత కుటుంబాల వారికి అదనంగా రూ. 5,000/- వరకు లభించే అవకాశం ఉందన్నారు. ఏడాదికి కేవలం రూ. 4,250/- ఫీజుతో ఈ కోర్సు పూర్తి చేయవచ్చని, అనంతరం పెద్ద టెక్స్టైల్ కంపెనీలలో ఉద్యోగాలు లేదా స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత అర్హతగా ఉండగా, మొత్తం 60 సీట్లు మెరిట్ ప్రాతిపదికన భర్తీ చేయబడతాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ మొదటి వారం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణం, నాంపల్లి, హైదరాబాద్‌లో సమర్పించవచ్చన్నారు. ఖమ్మం జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ సిబ్బంది, విద్యార్థులు , తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఎన్ఆర్ఎస్ విద్యార్థుల ప్రభంజనం

**జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు.**

**అభినందించిన యాజమాన్యం, విద్యార్థులు.**



**కోదాడ, ఏప్రిల్ 21 (మీడియా టుడే)–:**

సోమవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజీ విద్యార్థులు తమ ప్రభంజనాన్ని చాటి చెప్పారు. తమ కాలేజ్ చెందిన సుమారు 50 మంది విద్యార్థులు జాతీయస్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలకు అర్హత సాధించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు.జాతీయస్థాయిలో కాలేజీ కు చెందిన తొండపు దీపిక 438, గాదె జస్వంత్ 540, బి. విజయ్ 2952, బి.రేవంత్ 8231, జె. సుధాకర్ 10843, ఆర్. కార్తీక్ 14410, యారబోలు. శరణ్య 15220, బీ. శిరీష 17337, పొందూరి అమృత సుధావర్షిణి 28547 ర్యాంకులు సాధించినట్లు కాలేజ్ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా మంగళవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ జీ వీ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్ లు అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ఇంచార్జిలు ప్రవీణ్ , మౌనిక, ఇతర లెక్చరర్లు సిబ్బంది అభినందించారు.

## ప్రత్యేక ఇమ్యునైజేషన్ డ్రైవ్ విజయవంతం చేయాలి

**గర్భిణీలు, చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు**

**డీఎంహెచ్ఓ డా. సాంబశివరావు**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 21,మీడియా టుడే.**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన సూపర్వైజర్లు మరియు సంబంధిత సిబ్బందికి ప్రత్యేక ఇమ్యునైజేషన్ డ్రైవ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సమయానికి అందించడం ద్వారా మాతా–శిశు ఆరోగ్య రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. రొటీన్ ఇమ్యునైజేషన్‌లో టీకాలు తీసుకోకుండా మిగిలిపోయిన పిల్లలను గుర్తించి వారికి టీకాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి అర్హత కలిగిన గర్భిణీ స్త్రీ, చిన్నపిల్లకు తప్పనిసరిగా టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రత్యేక ఇమ్యునైజేషన్ డ్రైవ్‌ను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశ ఏప్రిల్ 27 నుండి మే 4 వరకు, రెండవ దశ జూలై 20 నుండి 27 వరకు, మూడవ దశ అక్టోబర్ 12 నుండి 19 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాక్సిన్ నిల్వ మరియు సరఫరా పర్యవేక్షణ కోసం ఉపయోగించే "ఈ–విన్" (వం×చీ) మొబైల్ అప్లికేషన్‌పై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. అలాగే, కోవిడ్ టీకాల కోసం ఉపయోగించిన కోవిన్ పోర్టల్ తరహాలో గర్భిణీలు, చిన్నపిల్లల టీకా వివరాల నమోదుకు రూపొందించిన "యు–విన్" పోర్టల్‌పై కూడా అవగాహన కల్పించారు. ఇకపై ప్రతి టీకా పొందిన శిశువు వివరాలు యు–విన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ, డీఐఓ నర్సంపేట డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ముందస్తు ప్రణాళికతో నిర్ణయించిన తేదీల్లో టీకాలు అందించాలని తెలిపారు.ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇఫ్తీకర్ అహ్మద్ మాట్లాడుతూ సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల గుర్తింపునకు పరీక్షలు నిర్వహించి, బాధితులకు నిరంతర చికిత్స అందించాలని సూచించారు.
మాతా–శిశు సంరక్షణ అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయించడం ద్వారా సురక్షిత ప్రసవాలు జరిగేలా చూడాలని, మాతా–శిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరంలేని సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జ్ డీపిహెచ్ఎన్ఓ మనోజ్, సూపర్వైజర్లు మరియు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**



**రామచంద్రపురం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 21**

పటాన్ చెరు నియోజకవర్గ రామచంద్రపురం భారతీయ జనతా పార్టీ డివిజన్ ఆఫీసులో సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ మహిళా అక్రోష్ ర్యాలీ సన్నాక సమావేశం జరిగింది. పార్లమెంట్ లో మహిళా బిల్లు పైన వ్యతిరేకంగా ఓటు వేసి విగిపోయినట్టు చేసిన కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలకు వ్యతిరేకంగా హైద్రాబాద్ లో భారీ నిరసన కార్యక్రమాలు రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజు 3:45 నిమిషాలకు నిర్వహించబడుతుందని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మహిళలతో హైదరాబాద్ కు బయలుదేరి, నిరసన ర్యాలీలో పాల్గొనాలన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని డివిజన్ల అధ్యక్షులకు, మండల అధ్యక్షులకు, రాష్ట్ర నాయకులు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, అమీన్ పూర్ మండలం బీరంగూడ డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్, బొల్లారం డివిజన్ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అంజిరెడ్డి, నందా రెడ్డి, ప్రవీణ్, రఘు, సీనియర్ నాయకులు బైండ్ల కుమార్, కృష్ణమూర్తి, శ్రీధర్ రెడ్డి, రాజేందర్ గౌడ్, రాజ్ కుమార్, ముత్యాల వెంకటేష్, మహిళా నాయకురాలు సుజాత, అనూష, పద్మ, బసమ్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌లా తెలంగాణ మారే ప్రమాదం

**డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి):**

కాగజ్‌నగర్, ఏప్రిల్ 21: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైతే తెలంగాణ రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్ పరిస్థితిని ఎదుర్కొనే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలో పోడు రైతుల సమ్మేళనంలో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఉద్యోగుల జీతాల్లో కోత విధించే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇదే పరిస్థితి తెలంగాణలో కూడా ఎదురయ్యే అవకాశం ఉందన్నారు.జగిత్యాలలో జరిగిన బీఆర్ఎస్ సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆ సభను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే మరో సమావేశం నిర్వహించారని ఆరోపించారు.రాష్ట్ర అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టి స్పష్టంగా కనిపించిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల సంక్షేమం కంటే విమర్శలకే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.కాంట్రాక్టుల కేటాయింపుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో ఎక్కువశాతం కాంట్రాక్టులు స్థానికులకే ఇచ్చామని గుర్తు చేశారు.పోడు రైతుల సమస్యలపై మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో అటవీ అధికారుల ఆగడాలు పెరిగాయని, రైతులను భూముల నుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పోడు భూముల రక్షణ కోసం గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని విమర్శిస్తూ, తిరిగి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోడు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగణన విధుల్లో నిర్లక్ష్యం వద్దు

**డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి**

**ఖచ్చితమైన గణాంకాలే అభివృద్ధికి బలం శిక్షణలో సూచనలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (ఏప్రిల్ 21):**

మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ మండలం ఎల్లంపేట గ్రామంలోని భారత్ బైబిల్ కాలేజీలో నిర్వహించిన జనగణన శిక్షణ కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,.. దేశాభివృద్ధిలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, వనరుల కేటాయింపు, భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు ఖచ్చితమైన గణాంకాలు అత్యంత అవసరమని తెలిపారు.

**పారదర్శకంగా డేటా సేకరణకు ఆదేశాలు:**

జనగణన సేకరణలో ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా, క్షేత్రస్థాయిలో పూర్తి పారదర్శకతతో డేటాను నమోదు చేయాలని అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రతి వివరాన్ని జాగ్రత్తగా సేకరించడం ద్వారా మాత్రమే నిజమైన గణాంకాలు అందుతాయని సూచించారు.

**విధివిధానాలపై పలు సూచనలు:**



సెన్సస్ ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు ఇచ్చారు. శిక్షణలో పాల్గొంటున్న సిబ్బంది పూర్తి అవగాహనతో బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి, ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామి, ఎలక్షన్ సెక్షన్ డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, మేడ్చల్ డిప్యూటీ తహసీల్దార్ అనుష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో 4.61 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**డంపింగ్ యార్డ్ రద్దు వరకు పోరాటం కొనసాగుతుంది**

**పథకాల పేర్లు మార్చినా పర్లేదు కానీ పేదల పథకాలు నిలిపివేయొద్దని విజ్ఞప్తి**

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 21 :**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 461 మంది లబ్ధిదారులకు రూ.4,61,53,473 విలువైన కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చాయని అన్నారు. పథకాల పేర్లు మార్చినా పర్లేదు కానీ పేదలకు మేలు చేసే పథకాలను నిలిపివేయడం సరికాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డల భవిష్యత్తు కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు, ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్లు అందించి పేద కుటుంబాలకు పెద్ద ఎత్తున సహాయం చేసినట్లు గుర్తు చేశారు. అలాంటి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.అదే విధంగా హుజురాబాద్‌లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటుందని అన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు ప్రజలతో కలిసి ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ముని శిరీషకు పీహెచ్.డీ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 21 :**

ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని సుంకర ముని శిరీషను డాక్టరేట్ వరించింది. 'సంభావ్య మధుమేహ నిరోధక కారకాలుగా ఎన్–హెటెరోసైక్లిక్ సమ్మేళనాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ సంబంధిత మూల్యాంకనం' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బేడ దుర్గాప్రసాద్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ముని శిరీష డాక్టరేట్ పరిశోధన, టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ (టీ2డీఎం) నిర్వహణ కోసం నూతన చికిత్సా అణువులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిందని తెలియజేశారు. వినూత్న మెడిసినల్ కెమిస్ట్రీ, గ్రీన్ సింథసిస్ పద్ధతుల ద్వారా, భోజనం తరువాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలతో ముడిపడి ఉన్న కీలక ఎంజైమ్ లకు వ్యతిరేకంగా బలమైన నిరోధక చర్యను కలిగి ఉన్న ఆశాజనకమైన హెటెరోసైక్లిక్ సమ్మేళనాలను ఈ అధ్యయనం గుర్తించినట్టు వివరించారు. వీటిలో కొన్ని సమ్మేళనాలు ప్రామాణిక ఔషధమైన అకార్బోస్ తో సమానమైన సామర్థ్యాన్ని ప్రదర్శించాయన్నారు. ఈ పరిశోధన, సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన మధుమేహ నిరోధ చికిత్సల అభివృద్ధికి గణనీయమైన తోడ్పాటును అందిస్తుంది, భవిష్యత్ ప్రీ–క్లినికల్, క్లినికల్ పరిశోధనలకు బలమైన పునాదిని వేస్తుందని తెలిపారు. ముని శిరీష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## అమ్మ అనే బంధానికే మచ్చ తెచ్చిన కూతురు

**కన్నతల్లినే హత్యా చేసేందుకు దిగజారిన కూతురు, మనవళ్లు**

**మానవత్వం మట్టికరిపించిన ఘటన**

**ఆస్తి కోసం కన్నతల్లి గొంతు కోసి హత్య చేసేందుకు కూతురు క్రూరయత్నం**

**కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఘటన**

**కోదాడ, ఏప్రిల్ 21 (మీడియా టుడే)-:**



కన్నతల్లినే కడతీర్చేందుకు ప్రయత్నించిన ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని పాత గుడిబండ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సంబంధాలు, మానవత్వాన్ని మంటగలిపే ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కుక్కడపు గురవమ్మ అనే వృద్ధ మహిళకు నలుగురు కుమారులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. కుటుంబంలో ఆస్తి, వ్యక్తిగత సమస్యల కారణంగా తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి. ముఖ్యంగా చిన్న కూతురు గుడిద లక్ష్మి కుటుంబంలో వివాదాలు మరింత పెరిగాయి. లక్ష్మి కుమారుల్లో ఒకరికి ఆరోగ్య సమస్యలు ఉండటంతో, ఈ విషయం పై తరచూ కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు జరుగుతున్నాయి. ఈ వివాదాల్లో గురవమ్మ తరచూ జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించేది.అయితే, ఇదే విషయం చిన్న కూతురు కుటుంబానికిఅయితే, ఇదే విషయం చిన్న కూతురు కుటుంబానికిఆగ్రహానికి కారణమైంది. ఈ క్రమంలోనే, సోమవారం అర్ధరాత్రి సమయంలో లక్ష్మి, ఆమెకుమారులు కలిసి గురవమ్మ పై దాడి చేసి హత్యచేయాలని ప్రయత్నించినట్లు సమాచారం .వృద్ధురాలు తీవ్రంగా గాయపడగా, స్థానికులుగమనించి వెంటనే అడ్డుకున్నారు. అనంతరంఆమెను చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్నపోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబకలహాలు ఎంతటి దారుణానికి దారి తీసాయో ఈఘటన స్పష్టంగా చూపిస్తోందని స్థానికులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. మానవత్వం మసకబారుతున్నకన్నతల్లినే హత్య చేయాలని ప్రయత్నించడంసమాజంలో విలువలు ఎంతగా దిగజారి పోయాయో సూచిస్తోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.కుటుంబ బంధాలు చల్లారిపోతే ఇలాంటి ఘటనలుపునరావృతమవుత ాయనే ఆందోళనవ్యక్తమవుతోంది. ఈ విషయం తెలుసుకున్న కోదాడరూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి ప్రభుత్వాసుపత్రిలోచికిత్స పొందుతున్న మహిళలను వివరాలు అడిగితెలుసుకున్నారు.

## ప్రకాష్ నగర్‌లో ఎఐ ఎక్సరే పరికరంతో హెల్త్ క్యాంప్

### కౌన్సిలర్ అవుట శ్రీనివాస్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 21 (మీడియా టుడే):**
మిర్యాలగూడ పట్టణ 9 వార్డు ప్రకాష్ నగర్ పరిసరాల్లో వివిధ పరిశ్రమలు, కార్మాగారాలు మిల్లుల ద్వారా వ్యాపిస్తున్న కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ప్రజా ఆరోగ్య పరిరక్షణకే ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పట్టణంలోని 9వార్డు కౌన్సిలర్ అవుట శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో ఏఐ ఎక్సరే పరికరంతో శ్వాస కోశ, క్షయ వ్యాధి, బీపీ షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఏఐ మిషన్ ద్వారా 122 మందికి ఎక్స్ రేలు తీయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిపున్, సహెచ్ మోతిలాల్, హెచ్ఐ ఓ ప్రభాకర్, వాసు దేవరెడ్డి, వైద్యారోగ్య సిబ్బంది ప్రమీల, నాగిరెడ్డి, ఇనాయత్, కవిత, ఉమారాణి, నాగమణి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కి సన్మానము



**నడిగూడెం, ఏప్రిల్ 21 ( మీడియా టుడే)**
సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి కోదాడ నియోజకవర్గం వర్గ కమిటీ ఆధ్వర్యంలో నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నడిగూడెం మండల తహసిల్దార్ సోమపశీగు సూరయ్య గారికి శు భాకాంక్షలు తెలిపి సన్మానించడం మైనది ఈ సందర్భంగా సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారులు చింతాబాబు మాట్లాడుతూ అటెండర్ స్థాయి నుంచి అంచెలు అంచలుగా ఎదిగి తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించినందుకు చాలా సంతోషంగా ఉందని నేటియువత సూరయ్య గారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు మండల ప్రజల సమస్యలను పరిష్కరించి ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు సోమ పశీగువెంకటయ్య నడిగూడెం మండల అధ్యక్షులు చారాల వెంకటాచారి మరియు మండల కార్యదర్శి వీరబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్తు సరఫరాల్లో అంతరాయం

**కోదాడ, ఏప్రిల్ 21 (మీడియా టుడే)-:**
అనంతగిరి మండలంలోని గోండ్రియాల సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు గోండ్రియాల సబ్ స్టేషన్ పరిధిలోగల గొంండ్రియాల, కొత్తగూడెం, మంగళ తండ మరియు చిమిర్యాల గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండును ఉంటుందని ఏఈ మంగళవారం ఓ ప్రకటనలు తెలిపారు.

# వెలిదండ జడ్.పి.హెచ్.ఎస్‌లో హెచ్, పి,వి వ్యాక్సినేషన్

# ( హ్యూమన్ పాపిలోమా వైరస్) కార్యక్రమం

### ప్రారంభించిన సర్పంచ్ చెన్నగాని సాంబయ్య గౌడ్



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 21)**
వెలిదండ, ఏప్రిల్ 21 : గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం విద్యార్థినులకు (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఘనంగా ప్రారంభించారు. బాలికల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని, వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థినులకు టీకా వేయించే ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చెన్నగాని సాంబయ్య మాట్లాడుతూ.. భవిష్యత్తులో మహిళలకు వచ్చే సర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) మహమ్మారిని నివారించడంలో ఈ టీకా రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అధికారులు వెల్లడించిన కీలక వివరాలు:జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఈ వ్యాక్సినేషన్ అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన అర్హతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:లి అర్హత: 14 సంవత్సరాలు నిండి, 15వ ఏట ప్రవేశించే బాలికలందరికీ ఈ టీకా వేయబడుతుంది (21-01-2011 నుండి 31-03-2012 మధ్య జన్మించిన వారు).లి ప్రత్యేక వెసులుబాటు: మార్చి 8, 2026 నుండి ప్రారంభమైన ఈ 90 రోజుల ప్రత్యేక క్యాంపెయిన్ కాలంలో, 15 ఏళ్లు నిండిన బాలికలు కూడా టీకా తీసుకోవడానికి అర్హులు.లి నిరంతర ప్రక్రియ: మూడు నెలల క్యాంపెయిన్ ముగిసిన తర్వాత కూడా, సాధారణ టీకా పంపిణీలో భాగంగా ప్రతి ఆరోగ్య కేంద్రంలో 14 ఏళ్ల బాలికలకు ఈ వ్యాక్సిన్ నిరంతరం అందుబాటులో ఉంటుంది.బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పిల్లలకు టీకాలు వేయించాలని ఈ సందర్భంగా అధికారులు మరియు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మక వెలికితీతకే పోటీలు

**పకడ్బందీగా సంక్షేమ వారోత్సవాలు అమలు - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ విద్యార్థులకు వివిధ పోటీలు - ఆకట్టుకున్న చిత్రలేఖనం, డిబేట్ ఇతర పోటీలు**

**విజేతలకు బహుమతుల అందజేత**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 21 :**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక వెలికితీతకే పోటీలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ పీఎం శ్రీ విద్యాలయంలో విద్యార్థులకు క్విజ్, డిబేట్, చిత్రలేఖనం తదితర పోటీలు మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ముందు గా విద్యార్థుల పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి.. అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారని, జూన్ 12 వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇప్పటి దాకా చేసిన పనులు వివరిస్తూ.. భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు కార్యక్రమం అమలు చేస్తుందని వెల్లడించారు. ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరుగురు ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, అవగాహన కల్పించామని, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు అమలు, గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని, డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించామని వివరించారు. సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కిచెన్, స్కూల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామని పేర్కొన్నారు. టాలెంట్ హంట్ లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి.. వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. అన్ని విద్యాలయాలకు కావాల్సిన మరమ్మత్తుల వివరాలు సేకరించి.. ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, అన్ని విద్యాలయాల్లో కామన్ డైట్ మెనూ అమలు చేస్తుందని వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి పుస్తకాలతో పాటు దిన పత్రికలు, కథల పుస్తకాలు చదవాలని సూచించారు. ఆటలు లేదా ఏదైనా ఒక రంగంలో బాగా సాధన చేసి.. రాణించాలని పేర్కొన్నారు. పరిసరాల పై అవగాహన ఉండాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని సూచించారు. విలువైన సమయం వృథా చేయవద్దని వివరించారు. విద్యార్థులు అందరూ ఏ నేపథ్యం నుంచి వచ్చినా కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, మంచి స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, గురుకులాల డీసీఓ థెరిస్సా, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సిలివేరి లావణ్య, ప్రిన్సిపాల్ బీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## "సమాన హక్కుల కోసం అంబేద్కర్ పోరాటం చరిత్రలో చిరస్థాయి"

### - ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్:**
సమాజంలో పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు డా. బీ.ఆర్. అంబేద్కర్ అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. మనూరు మండలంలోని తుమ్నూర్ గ్రామంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు గర్వించే గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం లభిస్తున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యతోనే సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సంజీవ్, బ్రహ్మానందరెడ్డి, దత్తు, మనూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మోహన్‌రెడ్డి, హన్మయ్య, భారత్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



**నడిగూడెం ,ఏప్రిల్ 21( మీడియా టుడే):**
స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు శెట్టి రజిని ని మంగళవారం ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు సంబంధించి వివిధ అంశాలలో ముందుండి విజయవంతంగా పూర్తి చేస్తున్న నేపద్యంలో ఆమెను అభినందించారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఇంటర్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించడంతో లెక్చరర్లు, ఉపాధ్యాయులను అభినందించారు. అందరి సహకారంతో నూరు శాతం ఫలితాలు సాధించామని ప్రిన్సిపాల్ వాణి అన్నారు. మండలంలో కూడా గురుకుల బాలికలు టాపర్స్ గా నిలవడం అభినందనీయం అన్నారు. పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. రజిని గతంలో సావిత్రిబాయి పూలే అవార్డును కూడా అందుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు రజనీ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. సన్మాన గ్రహీత రజనీ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించిన ఫలితంగానే తనకు గుర్తింపు లభించింది అన్నారు. ఇకముందు కూడా ఇదే విధంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 23న సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సమీక్ష సమావేశం

**కార్మికులకు న్యాయం కల్పించడమే లక్ష్యం**

**- ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు**



**మణుగూరు ,ఏప్రిల్21(మీడియా టుడే):**
హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఈ నెల 23న ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరగనుంది. సంస్థ చైర్మెన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి సమక్షంలో ఈ సమావేశం నిర్వహించబడుతుంది.సింగరేణి సంస్థలో పనిచేస్తున్న షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ సమావేశం వేదిక కానుంది. ఇటీవల కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యను కలిసిన టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేయడంతో పాటు పలు సంఘాలు చేసిన విజ్ఞప్తులకు స్పందనగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నాగెల్లి వెంకటేశ్వర్లు కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులు తమ సమస్యలను ఈ సమావేశంలో వినిపించి న్యాయం పొందాలని ఆయన సూచించారు.ఈ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ చీఫ్ లైజనింగ్ అధికారులు, 11 ఏరియాల లైజనింగ్ అధికారులు, కమిషన్ సభ్యులు,వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు హాజరుకానున్నారు.

## మున్సిపాలిటీ కార్యాలయానికి ఫ్రిడ్జ్ వితరణ



**మణుగూరు ,ఏప్రిల్21(మీడియా టుడే):** వేసవిని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని మణుగూరు మున్సిపాలిటీ సిబ్బందికి, వర్కర్లకు, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే పట్టణ ప్రజలకు అవసరమయ్యే విధంగా దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రిడ్జ్ ను అందజేశారు. మంగళవారం ట్రస్ట్ సభ్యులు దోసపాటి వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో దోసపాటి నాగేశ్వరరావు గారి చేతులమీదుగా మున్సిపాలిటీ కమిషనర్ టి ప్రసాద్ కి అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... మణుగూరు ప్రజల అవసరాలను గుర్తించి వివిధ రూపాల్లో తమ సేవలు అందిస్తున్న దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. రూ .10వేల విలువ గల ఫ్రిడ్జ్ ను వర్కర్లకు, సిబ్బందికి తాగేందుకు చల్లని నీరు అందజేసిన దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కత్తి రాము, బండారు నరసింహారావు, శ్యామ్, మున్సిపాలిటీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్యాలయానికి ఫ్రిడ్జ్ వితరణ



**మణుగూరు ,ఏప్రిల్21(మీడియా టుడే):** వేసవిని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని మణుగూరు మున్సిపాలిటీ సిబ్బందికి, వర్కర్లకు, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే పట్టణ ప్రజలకు అవసరమయ్యే విధంగా దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రిడ్జ్ ను అందజేశారు. మంగళవారం ట్రస్ట్ సభ్యులు దోసపాటి వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో దోసపాటి నాగేశ్వరరావు గారి చేతులమీదుగా మున్సిపాలిటీ కమిషనర్ టి ప్రసాద్ కి అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... మణుగూరు ప్రజల అవసరాలను గుర్తించి వివిధ రూపాల్లో తమ సేవలు అందిస్తున్న దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. రూ .10వేల విలువ గల ఫ్రిడ్జ్ ను వర్కర్లకు, సిబ్బందికి తాగేందుకు చల్లని నీరు అందజేసిన దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కత్తి రాము, బండారు నరసింహారావు, శ్యామ్, మున్సిపాలిటీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాలకు 23న వేలంపాట

**ఆసక్తిగలవారు తప్పక పాల్గొనాలి: ఎక్సైజ్ సీఐ రఘునాథ్ రెడ్డి**



**నారాయణఖేడ్:** వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 23వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రఘునాథ్ రెడ్డి తెలిపారు.పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు ఈ వేలంపాట జరగనుంది. ఈ వేలంలో పల్సర్, హోండా షైన్, హోండా యాక్టివా తదితర వాహనాలు ఉండనున్నాయని ఆయన పేర్కొన్నారు.ఆసక్తి గల వ్యక్తులు నిర్ణీత సమయంలో హాజరై వేలంపాటలో పాల్గొని అవకాశం వినియోగించుకోవాలని సూచించారు.

# గ్రాండ్ గా జరిగిన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి జన్మదినోత్సవ వేడుకలు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**
ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు శ్రేణుల సమక్షంలో ఘనంగా నిర్వహించనైనది.ముందుగా శ్రేణులు ప్రత్యేకంగా తయారుచేయించిన కేక్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కాపా సుధాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,ముళ్ళపాటి సీతారాములు , రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు భానోత్ బాలాజీ నాయక్, ముఖ్య నాయకులు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ వారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మనం అందరం కలిసి కట్టుగా క్రమశిక్షణతో ఉండి పార్టీ అభివృద్ధికొరకు నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కె కె సీ అధ్యక్షులు విప్లవ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు భానోత్ రామ్మూర్తి నాయక్, చింతమల్ల రవి, ఉన్నం రాజశేఖర్,మూడుముంతల గంగరాజు యాదవ్,హాఫీజుద్దీన్,మస్తాన్,రాజశేఖర్,గుమ్మా రోశయ్య ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా విభాగం బెల్లంకొండ శరత్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,వేల్పుల మురలి, శేఖర్,మెరుగు రత్నరాజు ,రత్నాకర్,లింగం శ్రీనివాస్,హరినాథ్,గొల్లపూడి వీరయ్య,కిలారి వెంకటరమణ, దుర్గ, పంది రాజు గౌడ్,ప్రతిభారెడ్డి,అన్నపూర్ణ,భవాని,సైదులు,బిక్షపతి రాథోడ్,రఫీ, బబ్బూరి నరేంద్ర,యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు

# బలోచిస్తాన్ నుండి పహల్గామ్ ఉగ్రదాడి మొదటి వార్షికోత్సవ సందేశం

**-మిర్ యార్ బలోచ్ - బలోచిస్తాన్ ప్రజలు నివాళులు అర్పిస్తున్నారు**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 21:**
పహల్గామ్‌లో జరిగిన అమానుష ఉగ్రదాడి మొదటి వార్షికోత్సవం సందర్భంగా, కుటుంబ సభ్యుల ముందే ఇరవై ఆరుగురు నిరాయుధ పర్యాటకులను లక్ష్యంగా చేసుకున్న ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి బలోచిస్తాన్ ప్రజలు నివాళులు అర్పిస్తున్నారు.ఈ దాడిలో తమ ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబాల దుఃఖాన్ని మేము లోతుగా పంచుకుంటున్నాం. ఎందుకంటే గత డెబ్బై ఎనిమిది సంవత్సరాలుగా మేమూ పాకిస్తాన్ ఉగ్రవాదం,ఆక్రమణ,దోపిడీకి నేరుగా బలైపోతున్నాం.మీ బాధ మాకు బాగా తెలుసు.గత సంవత్సరం ,పాకిస్తాన్ ఆక్రమణ సైన్యం తానే అంగీకరించిందిబలోచిస్తాన్‌లో రోజుకు దాదాపు 200 సైనిక ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, అంటే ఒక సంవత్సరంలో సుమారు 90,000 ఆపరేషన్లు.ఇటీవల,సంవత్సరాల పాటు నిర్బంధంలో ఉంచి,తీవ్రమైన హింసకు గురిచేసిన నిరపరాధ బలోచ్ యువకుల మృతదేహాలను వారు బయటకు విసిరేశారు.ఆ శరీరాలపై ఘోర హింసకు గురైన ఆనవాళ్లు కనిపించాయి: గోళ్లు, వేళ్లు పగలగొట్టడం, కళ్లను గాయపరచడం, 'పాకిస్తాన్ జిందాబాద్' నినాదాలను కత్తులతో చెక్కడం వంటి దారుణాలు. వారు బతికున్నప్పుడు ఈ నినాదాలు చెప్పించలేకపోయిన దానికి ఇదే సాక్ష్యం. గతంలో, ముఖ్యంగా 1970లలో, వేలాది మంది బలోచ్ ప్రజలను అపహరించి,తక్కువ ఎత్తులో ఎగిరే హెలికాప్టర్ల నుండి కింద పడవేసిన ఘటనలు చోటుచేసుకున్నాయి .పహల్గామ్ దాడి పాకిస్తాన్ సైన్యం మరియు ఐఎస్ఐ చేత నిర్వహించబడిన ఉగ్రకార్యమే అన్న విషయంలో ఎలాంటి సందేహం లేదు. దీనికి ప్రతిగా భారత ప్రభుత్వం పాకిస్తాన్‌లోని లక్ష్యాలను, సైనిక స్థావరాలను దాడి చేయడం ధైర్యవంతమైన మరియు ప్రశంసనీయమైన నిర్ణయం.ఆరు కోట్ల బలోచ్, సింధీ, పశ్తూన్ ప్రజలు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారితో, భారత సాయుధ దళాలతో, అలాగే 1.4 బిలియన్ భారతీయులతో కలిసి నిలబడ్డారు, ఇంకా నిలబడుతూనే ఉంటారు.ప్రస్తుతం కొనసాగుతున్న "ఆపరేషన్ సిందూర్" ను మరింత వేగంగా, మరింత తీవ్రంగా కొనసాగించాలి. ప్రతి ఆలస్యం పాకిస్తాన్‌కు తన ఉగ్ర నెట్‌వర్క్‌లను బలపరచుకునే అవకాశం ఇస్తుంది. ఐఎస్ఐ పెంచిపోషించిన లష్కర్-ఎ-తయ్యబా, జైష్-ఎ-మొహమ్మద్ వంటి సంస్థలు ఇప్పుడు పంజాబ్ నుండి బలోచిస్తాన్, పశ్తూనిస్తాన్, సింధ్ వరకు వ్యాపించాయి. ఈ సంస్థలు పాకిస్తాన్ సైన్యం మద్దతుతో, రాజకీయ వేదికలతో, అధికార ప్రోటోకాల్‌తో, భారీ నిధులతో పెరుగుతున్నాయి. ఇవి మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి.మిత్రులుగా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని మేము కోరుతున్నాం ఆపరేషన్ సిందూర్‌ను మళ్లీ ప్రారంభించి, మరింత తీవ్రతరం చేయడంలో ఆలస్యం చేయకండి. ఈ ఉగ్ర సంస్థలు ఐఎస్ఐ మరియు పాకిస్తాన్ సైన్యానికి పొడిగింపులే. వీటిని పూర్తిగా నిర్మూలించాలంటే, వీటిని సృష్టించే వ్యవస్థనే ఓడించాలి.ఇది కీలక సమయం. బలోచిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, పశ్తూనిస్తాన్, సింధ్ ప్రాంతాల్లో లక్షలాది ప్రజలు సైనిక దౌర్జన్యానికి విసిగి, తమ ప్రియమైనవారిని సమాధి చేస్తున్నారు. న్యాయం, స్వేచ్ఛ కోసం వారు ఎదురు చూస్తున్నారు.బలోచిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ ప్రజలు ఆక్రమణకు విసిగిపోయినా, వారి ఆత్మస్థైర్యం చెదరలేదు. భారత ప్రజలు కూడా త్యాగానికి సిద్ధంగా ఉన్నారని నాకు నమ్మకం ఉంది.చరిత్ర మనకు గుర్తుచేస్తుంది---1971లో ఇందిరా గాంధీ బంగాళీలపై జరిగిన హింసను ఆపి, వారికి స్వాతంత్ర్యం సాధించడంలో సహాయం చేశారు. నేడు, బలోచిస్తాన్ విముక్తికి మద్దతు ఇచ్చే అవకాశాన్ని చరిత్ర మళ్లీ భారత ప్రధానమంత్రి ముందు ఉంచుతోంది.సర్, మీరు ఒక దేశ భవిష్యత్తును మలచగల అవకాశం మీ ముందుంది. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే కాదు, చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచే అవకాశం కూడా ఇదే.

# బీహెచ్ఈఎల్ అధికారులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమావేశం

**రామచంద్రాపురం/ పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 21**
రామచంద్రపురం బిహెచ్ఈఎల్ పరిశ్రమ అధికారులతో పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల బిహెచ్ఈఎల్ భూములకు సంబంధించి నెలకొన్న వివాదాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, కాలయాపన చేస్తే ప్రజల నుండి వ్యతిరేకత ఎదురుకోవాల్సి వస్తుందని బిహెచ్ఇయల్ ఈడి శ్రీనివాస్, ఏజిఎం సురన్ ప్రసాద్ లకు , స్థానిక రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. ప్రధానంగా ఈఎస్ఐ చర్చి సమీపంలో గల బీరప్ప గుడిని బిహెచ్ఈయల్ పరిశ్రమ భూమిలో ఉందంటూ సంబంధిత అధికారులు తొలగించాలని తెలిపారు. పరిశ్రమ ఏర్పాటు చేయకముందు నుండి గుడి అక్కడే ఉందని తెలిపారు. వెంటనే అదే స్థలంలో గుడిని



పునర్నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే రామచంద్రపురం రాయసముద్రం చెరువు, హిందూ శ్మశానవాటిక సుందరీకరణకు సహకరించాలని కోరారు. రామచంద్రాపురంలో జరిగే అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు.

# ఉపాధి కూలీలకు ముఖ గుర్తింపుతో ముప్పు తిప్పలు

**ఉపాధి పని చేసిన కూలీలకు - ఫోటో రాదు - హాజరు పడదు"**

**ఉపాధి పని చేసిన కూలీల పరిస్థితి ఆగం ఆగం అయోమయం పరిస్థితిలో కూలీలు"**

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21**
జిల్లాలోని టేకుమట్లమండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి పని చేసిన కూలీలకు ఉపాధి పని చేసిన ఫోటో రాదు హాజరు పడదు కూలీల పరిస్థితి ఆగం ఆగం అయోమయంలో కూలీలు అంటూ జయశంకర్ భూపాలపల్లి సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు.సంబంధిత టెక్నికల్ అధికారుల నిర్లక్ష్యం,సాంకేతిక వైఫల్యాలకు అధికారులే కారణం అంటూ తక్షణమే వారి పైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో గల గ్రామాల్లో జాబ్ కార్డులను ఏ కారణం లేకుండా ఆ కారణంగా తొలగించినారు. తొలగించిన జాబ్ కార్డులను తిరిగి ఒకటి కూడా నమోదు చేసిన దాఖలు కానరావడం లేదు అన్నారు .అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనబడుతోంది అన్నారు. పనిచేసిన కూలీలకు వారానికి ఒకసారి వేతనం ఇవ్వాలని చట్టం చెప్తుంది కానీ మూడు నెలలుగా పని చేసిన కూలీలకు ఒక పైసా కూడా ఇచ్చిన దాఖలు లేవు, వేతనం లేక కూలీలు చాలా ఇబ్బంది పడుతున్నారు.పనిచేసే చోట కనీసం మంచినీళ్ల సౌకర్యం, టెంటు, వికలాంగులకు పని కల్పించడం లేదన్నారు.ఉపాధి హామీ కూలీలకు ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం ప్రమాద బీమా సౌకర్యం లేదు, మండుతున్న ఎండలో పనిచేస్తున్న కూలీలకు అదనంగా వేసవి అలవెన్స్ ఇవ్వాలి అవే 300 రూపాయలు కట్టిస్తున్నారు గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయి అని తెలిపారు. పనిచేసిన కూలీలకు వేతనాలు అందక ఒకపక్క ఫోటో గుర్తింపు రాక మండుతున్న ఎండలో ఫోటో కోసం గంటల తరబడి నిలబడి వేచి ఉంటున్నారు.సాంకేతిక నిర్లక్ష్యం చేస్తున్న అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే హాజరు వేసి కూలీలను ఆదుకోవాలని కోరుతున్నాం,కూలీలను సమీకరించి ఆందోళనలకు, పోరాటాలు చేసేందుకు సిద్ధం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కృష్ణవేణి వార్షికోత్సవ వేడుకలు




**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 21:**
రాయికల్ పట్టణంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ "తరంగిణి-2026" పేరుతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ.....వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులలోని ప్రతిభ పాటవాలు వెలికి తీయడానికి దోహదపడతాయని. ..విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు పలు సందేశాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రమ్స్, గిటార్, పియానో, డ్యాన్సులు, పౌరాణిక దేశభక్తి నృత్యాలతో పలువురిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపే దానికి కృషి చేయాలి

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 21 :** సంగారె డ్డిలో డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ(PAC) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ హాజరై పార్టీ బలోపేతంపై కీలక సూచనలు చేశారు. సమావేశంలో జిల్లాలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించడం, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వ్యూహాలు సిద్ధం చేయడం, నాయకులు మరియు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. నాయకులు పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉండాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 24న ఖేడ్‌లో జాబ్ మేళా




**నారాయణఖేడ్:** నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 24న పదోతరగతి నుంచి డిగ్రీ చదివిన 18 నుంచి 30 ఏళ్లలోపు వయస్సు గల నిరుద్యోగ యువతుల (మహిళల) కు జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.జి.నారాయణ తెలిపారు. ఐటీ, ఐటీఈఎస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్, బ్యాంకింగ్, ఇండస్ట్రియల్ సెక్టార్లు వాయిస్, నాన్ వాయిస్ ఉద్యోగాలు ఉన్నాయన్నారు. సదాశివపేట, షాద్ నగర్, మేడ్చల్, హైదరాబాదు ప్రాంతాల్లో పనిచేయాల్సి ఉండగా వేతనం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు చెల్లిస్తారని తెలిపారు. ఖేడ్ ప్రాంత నిరుద్యోగ యువతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పటాన్‌చెరు అభివృద్ధిపై మంత్రి దామోదర్ రాజనర్సింహతో కాట శ్రీనివాస్ గౌడ్ భేటీ

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 21 :**
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను వారి నివాసంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్థానిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ఇతర ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ అంశాలపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం ఏప్రిల్ 21 (మీడియా టుడే)**
విద్యార్థుల ఆరోగ్యం పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక గురుకుల పాఠశాల హాస్టల్లో,ఎస్సీ బాలుర హాస్టల్లో నేషనల్ వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం లో దోమల మందు నివారణ కొరకు ఆల్ఫా సైపర్ మైత్రిన్ దోమల మందు ను పిచికారి చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమల వల్ల అనేక విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి దోమల నివారణ ఒక్కటే మార్గమన్నారు.హాస్టల్లో ఉండే విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని పాఠశాల,హాస్టల్ పరిసరాలలో దోమల మందు పిచికారి చేయించడం జరిగిందన్నారు.ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాల్లో పారిశుధ్య పనుల కొరకు ప్రత్యేక చోరవ తీసుకుంటుందన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాల్లో పారిశుధ్య పనులలో సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి,సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ అమర్,పల్లె దావకాన డాక్టర్ హరినాథ్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఆశా కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మి,సునీత, ఉపాధ్యాయులు ,వైద్య సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు...

# బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అజ్మత్ నగర్‌లో రూ.1 కోటి కల్వర్టు నిర్మాణం పూర్తి

## మరో 15 రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి

## చిల్కానగర్--బోడుప్పల్ రాకపోకలకు భారీ ఊరట



**ఉప్పల్, ఏప్రిల్ 21 (మీడియా టుడే ప్రతినిధి):**
చిల్కానగర్ డివిజన్‌లోని అజ్మత్ నగర్ కాలనీలో ఇరిగేషన్ నాలా పై రూ.1 కోటి వ్యయంతో నిర్మించిన కల్వర్టు పనులు మరియు రెండు వైపుల సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయినట్లు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు.జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పూర్తయిన కల్వర్టు వద్ద పనులను పర్యవేక్షించిన ఆయన, సీసీ రోడ్ల క్యూరింగ్ ప్రక్రియ పూర్తయ్యిన అనంతరం మరో 15 రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.ఈ కల్వర్టు నిర్మాణంతో సికింద్రాబాద్ వైపు నుండి కళ్యాణ్‌పురి మీదుగా చిల్కానగర్, బోడుప్పల్ ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు గణనీయమైన సౌకర్యం కలుగుతుందని చెప్పారు. కాలనీ ప్రజల రాకపోకలు సులభతరం కావడమే లక్ష్యంగా ఈ పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.ఉప్పల్ కారిడార్ పనుల సమయంలో బోడుప్పల్, చిల్కానగర్ ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ కల్వర్టు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, బంటి గౌడ్, శ్యామ్, ఆజాద్, శ్రీనివాస్ రెడ్డి, అజ్మత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అతిశేష్ రాథోడ్, విశాతత్ ఎన్‌క్లేవ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, గోపాల్ రావు, హనుమంతు రావు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెకు కోస్గి బిఆర్ఎస్ మద్దతు



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**
:కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఈనెల 22వ తేదీ నుండి చేపడుతున్న ఆర్టీసీ సమ్మెకు కోస్గి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కోస్గి ఇంచార్జ్ టి వెంకట్ నర్సింలు పేర్కొన్నారు. మంగళవారం కోస్గి పట్టణ కేంద్ర బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను మరచిపోయి తీరని అన్యాయం చేస్తుందన్నారు. ఎన్నికల ముందు రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరచిపోయిన ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, వేతన సవరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు, 30% ఫిట్ మెంటను అమలు చేయాలని, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, బెడ్ విన్నర్ పోస్టులను పర్మినెంట్ ఉద్యోగుల కింద భర్తీ చేయాలని ట్రేడ్ యూనియన్ల పై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగులపై పనిభారం తగ్గించి కండక్టర్ డ్రైవర్ల పై కే ఎంపీఎల్ ఈపీకే వేధింపులు మానుకోవాలని అద్దె బస్సులను అధ్య డ్రైవర్లను ఆర్టీసీలో విలీనం చేసుకోవాలని మరియు 2019 సమ్మె కాలంలో నమోదైన పోలీసు కేసులను ఎత్తివేయాలని మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను అన్నింటిని చెల్లించడంతోపాటు దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కె సాయప్ప వెంకటేష్, శివకుమార్, శ్రీశైలం, నరేష్, వెంకట్ రాములు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై ఎస్పీ సమీక్ష

## రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి

## పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారం, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు - ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్21(మీడియా టుడే):**
కొత్తగూడెం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ముందుగా విధులు నందు ఉత్తమ ప్రతిభను కనబరిచి రివార్డులను అందుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు.అదే విధంగా పలు కేసులలో సమగ్ర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు.అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా,క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు.వేసవి కాలం సెలవుల దృష్ట్యా దొంగతనాలు జరగకుండా గస్తిని పెంచి పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.షీ టీమ్స్,భరోసా కేంద్రాల ఆవశ్యకత గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి బాధిత మహిళలకు అండగా ఉండాలని ట్వలిపారు.

# దశాబ్దాల చెత్త డంప్ స్థలం గ్రీన్ జోన్‌గా మార్పు

**గోదావరి తీరంలో ప్రకృతి వనం ఏర్పాటుకు శ్రీకారం - సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్21(మీడియా టుడే):** భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున దశాబ్దాలుగా ఉన్న చెత్త డంప్ సైట్‌ను గ్రీన్ జోన్‌గా మార్చే ప్రక్రియ ప్రారంభమైందని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తెలిపారు. ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మద్దతుతో, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఉన్న సమయంలో చేపట్టిన చర్యల ఫలితంగా ఈ మార్పుకు మార్గం సుగమమైందన్నారు.మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి గత సంవత్సరం గోదావరి గోదావరి కరకట్ట ప్రదేశాలలో చేపట్టిన కార్యక్రమాల గురించి ఆయన పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2025 మరియు ఫిబ్రవరి 2026 మాసంలో ప్లాస్టిక్ వ్యర్థాలను 100 కిలోల వరకు తొలగించడం జరిగిందని అలాగే అక్టోబర్ 2025లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఐదు ఎకరాలలో పదివేల యూకలిప్టస్ మొక్కలు గ్రామపంచాయతీ సహకారంతో నాటించి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం జరిగిందని అన్నారు. నవంబర్, డిసెంబర్ 2025 మాసములో దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేయడానికి భారీ యంత్రాలను మోహరించి, ఇసుక ఎక్స్ వెయిటర్ లారీలు వ్యర్థాలను గ్రామ పద్ధతిలో తొలగించడం జరిగిందని అన్నారు. క్లియర్ చేసిన భూమిని గ్రైండింగ్ చేసి ప్లాంటేషన్ కోసం సిద్ధం చేసి భద్రాచలం జిపి ద్వారా బయో రీమిడేయేషన్ ప్రయత్నంగా పదివేల యూకలిప్టస్ మొక్కలు నాటి గ్రామపంచాయతీ భద్రాచలం ద్వారా క్రమం తప్పకుండా వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారని అన్నారు.

**చెత్త డంప్ యార్డ్ నుంచి గ్రీన్ జోన్‌గా రూపాంతరం..**

గోదావరి ఒడ్డున ఉన్న గ్రీన్ జోన్ క్లైమ్ చేసిన వ్యర్థాల డంపింగ్ యార్డ్ నుండి కనిపించే రూపాంతరం రాబోయే రెండు మూడు సంవత్సరాలలో గోదావరి నది తీర ప్రాంతం యొక్క పర్యావరణ ఆరోగ్యాన్ని గన్నియంగా పెంచు తుందని ప్రాంతాన్ని మరింత శుభ్రపరచడం మరియు పునర్ధరించడంలో మంచి పురోగతి సాధిస్తుందని అన్నారు.దీని ప్రభావం వలన దశాబ్దాల నాటి చెత్త డంపింగ్ స్థలం గోదావరి పొడవున మంచి గ్రీన్ జోన్ గా రూపాంతరం చెంది పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరిస్తుందని దీంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజానీకానికి ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు.సారపాక భద్రాచలం వంతెన జాతీయ రహదారి అధికారులతో నిరంతర సమన్వయం ఫలితంగా 2026 మార్చ్ లో సారపాక భద్రాచలం వంతెన పై వీధిలైట్లు ఏర్పాటు చేయబడ్డాయని దీర్ఘకాలంగా ఉన్న ప్రజా భద్రత సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు.

**సిఎస్ఆర్ కింద ఐటీసీతో సమన్వయం...**

**వంతెన అప్రోచ్ రోడ్ల వెంట పూల మొక్కల పెంపకం..**

సి ఎస్ ఆర్ కార్యకలాపాల కింద ఐటీసీతో సమన్వయం చేసుకొని వంతెనకు రెండు వైపుల నుండి అప్రోచ్ రోడ్ల మధ్యస్థం పొడవునా పూల పెంపకం మరియు గ్రీన్ కవర్ పెంపుదల చేపట్టిందని, మార్చి 2026 లో పూర్తయిందని, దీని ఫలితంగా సౌందర్యం మరియు ఆకుపచ్చ కవర్ గనియంగా మెరుగుపడిందని అన్నారు.బ్రిడ్జి ఇల్యూమినేషన్ ద్వారా మెరుగైన రహదారి భద్రత, కీలకమైన ధమనుల రోడ్ల వెంట సౌందర్యం మరియు గ్రీన్ కవర్ తో గణనీయమైన మెరుగుదల, పరిపాలన ,కార్పొరేట్ సిఎస్ఆర్ మధ్య సమర్థవంత మైన సమన్వయం ద్వారా సాధించబడిందని ఆయన అన్నారు.

# జలమండలి సేవ్ వాటర్ వాలంటీర్" కార్యక్రమం

**జలమండలి నీటి వృథాను తగ్గించేందుకు**

**బాధ్యతాయుత నీటి వినియోగాన్ని ప్రోత్సహించేందుకు "సేవ్ వాటర్ వాలంటీర్" కార్యక్రమాన్ని ప్రారంభించింది.**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 21:** నీటి వృథాను అరికట్టేందుకు జలమండలి "సేవ్ వాటర్ వాలంటీర్" కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆన్‌లైన్‌లో నమోదైన వాలంటీర్లకు మొబైల్ యాప్ ద్వారా అనవసర వినియోగం వంటి నీటి వృథా ఫోటోలు అప్‌లోడ్ చేస్తే, ఉల్లంఘనలపై వినియోగదారులకు జరిమానాలు విధిస్తూ చురుకైన వాలంటీర్లకు ప్రోత్సాహకాలు అందిస్తోంది.కార్యక్రమం ముఖ్యాంశాలు:1. ఎవీఔూదీ వెబ్‌సైట్ ద్వారా వాలంటీర్ల ఆన్‌లైన్ నమోదు2. నీటి వృథా సంఘటనలను నివేదించేందుకు మొబైల్ యాప్3. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించే అమలు విధానంనమోదుకు అవసరమైన వివరాలు: పేరు చిరునామా మొబైల్ నంబర్ ఫోటోగ్రాఫ్ చెల్లుబాటు అయ్యే ఫోటో ఐడీ ప్రూఫ్‌సమర్పించిన దరఖాస్తులను ఎవీఔూదీ పరిశీలించి, అర్హులైన వాలంటీర్లను ఎంపిక చేసి కార్యక్రమంలో చేర్చుతుంది.మొబైల్ యాప్ ఢ ఫిర్యాదు ప్రక్రియ:1. ధృవీకరించిన వాలంటీర్లకు ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ యాక్సెస్ ఇవ్వబడుతుంది.2. నీటి వృథా సంఘటనలను ఫోటో ఆధారాలతో అప్లోడ్ చేయవచ్చు.3. ఫిర్యాదులు OTP ద్వారా ధృవీకరిస్తారు4. ధృవీకరించిన ఫిర్యాదులపై జలమండలి అధికారులు సమీక్ష చేసి అవసరమైన చర్యలు తీసుకుంటారు.జరిమానాలు ప్రోత్సాహకాలు:చ ధృవీకరించిన ఫిర్యాదులు సంబంధిత వినియోగదారుడి జూచీ కు అనుసంధానం చేసి లెడ్జర్‌లో నమోదు చేస్తారు. తగిన జరిమానాలు విధించబడతాయి మరియు సంబంధిత వినియోగదారుడికి సమాచారం పంపబడుతుంది. చురుకుగా




పాల్గొనే వాలంటీర్లకు ప్రోత్సాహకాలు అందించబడతాయి.HMWSSB అధికారిక వెబ్‌సైట్ (hyderabadwater.gov.in??) ýË" »»Quick Links" విభాగంలో »»SAVE WATER Volunteer Registrationµµ లింక్ అందుబాటులో ఉంది.ఈ కార్యక్రమంలో పౌరులు చురుకుగా పాల్గొని నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని, నీటి భద్రతతో కూడిన హైదరాబాద్ నిర్మాణానికి తోడ్పడాలని కోరుతున్నాము.నీటి నల్లాలకు మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారికి జరిమానా విధించడానికి, జలమండలి సరఫరా చేస్తున్న నీటిని తాగు నీటికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకమైన ఈ మొబైల్ యాప్ ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా నీటి నల్లాలకు మోటార్లను బిగించినా, తాగడానికి కాకుండా ఫ్లోర్లు కడగడం, వాహనాలు శుభ్రం చేయడం, గార్డెనింగ్, ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి ఓవర్ ఫ్లో, నిర్మాణ పనుల కోసం నీటిని వృథా చేస్తే జరిమానా విధించడానికి ఈ యాప్ ని రూపొందించారు. వాలంటీర్ ఆ ప్రాంతాల్లో ఇల్లీగల్ మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారిని, నీటి వృథా చేస్తున్న వినియోగదారులను గుర్తించి ఫోటో తో సహా యాప్ లో అప్లోడ్ చేయడం.. సదరు కనెక్షన్ గుర్తించి ట్యాగ్ చేయడం తో వెంటనే ఆ కన్స్యూమర్ కనెక్షన్ నెంబర్ పై జరిమానా వేయడంతో సదరు వినియోగదారుడి కనెక్షన్ అకౌంట్ కు పెనాల్టీ జమ అవుతుంది. అలాగే ఈ మొత్తం వచ్చే నెల బిల్ లో చెల్లించేలాగా రూపొందించారు.

# స్పష్టమైన ప్రణాళికతో కొత్త విద్యా సంవత్సరానికి సిద్ధం కావాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్21(మీడియా టుడే):** జిల్లాలో వచ్చే విద్యా సంవత్సరాన్ని స్పష్టమైన ప్రణాళికతో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సంవత్సరాంత సమీక్షలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో కలిసి ఆమె మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రాథమిక స్థాయిలో ఎఫ్ఎల్ఎన్, ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, లోటుపాట్లను సమీక్షించి, వచ్చే ఏడాది మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని



సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, మూతబడిన పాఠశాలల పునఃప్రారంభం, ఆధార్–అపార్ వివరాలు, మౌలిక వసతుల పరిస్థితిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెండింగ్‌లో ఉన్న మరమ్మతులు, నిర్మాణ పనులను వేగవంతం చేసి పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అలాగే భవిత భవనాల నిర్మాణంలో జాప్యాన్ని నివారించాలని పేర్కొన్నారు.వేసవి సెలవుల్లో విద్యార్థులు అభ్యసనానికి దూరం కాకుండా 45 రోజుల రాతపని ఇవ్వాలని, అందులో ప్రతి విద్యార్థి పాల్గొనేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు కలిసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలో 100 శాతం ఫలితాలు సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# రహ్‌ వీర్ పథకం ద్వారా రూ.25 వేల పారితోషికం

**జిల్లా ఎస్పీ నితిక పంత్**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా,(మీడియా టుడే ప్రతినిధి):** రోడ్డు ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యతగల పౌరులను (గుడ్ సమారిటన్స్) ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రహ్‌ వీర్ పథకం" ద్వారా రూ.25,000 నగదు పారితోషికంతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.అయితే కొంతమంది పౌరులు పోలీస్ కేసులు ఉంటాయనే భయంతో గాయపడిన వారికి సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని, ఈ భయాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం



"రహ్‌ వీర్ పథకం"ను ప్రవేశపెట్టిందని వివరించారు.ఈ పథకం ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారికి రూ.25 వేల నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రం అందజేయబడుతుందని తెలిపారు. సహాయం చేసిన వ్యక్తిపై ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం అందించి, సమీప ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి గాయపడిన వారిని తరలించాలని సూచించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలను కాపాడే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# బడిబాట కార్యక్రమం



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 21:** రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా అయోధ్య, కుమ్మరిపెల్లి, ఉప్పుమడుగు గ్రామాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ గౌడ్, మండలోజు రవీందర్, నాగరాజు, శ్రీకాంత్ గౌడ్, పద్మజ, వనిత, తిరుమల, అయోధ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శైలజ, వనమాల ప్రవళిక, విట్టల్, ఉప్పుమడుగు ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు స్వరూప, శిరీష, రాజేశం, లావణ్య, కుమ్మరిపెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు దేవలక్ష్మి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిబంధన ప్రకారమే పట్టాదారు పాస్ బుక్కులు మంజూరు చేయాలి

**అర్హత రైతులకు పట్టాదారు పాసు బుక్కులు ఇప్పించాలని**

**కలెక్టర్ ను కోరిన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు**



**మీడియా టుడే మధిర:** సాగు రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పట్టాదారు పాసుబుక్కులు మంజూరు చేయాలని మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి వినతిపత్రం అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు. ఎర్రుపాలెం మండలం మామునూరు రెవిన్యూ గ్రామంలో గతంలోగల సర్వే నెంబరు 113,106 నందు సుమారు 400 ఎకరాల భూమిని పేద ప్రజలకు ప్రభుత్వమే పట్టాలు ఇచ్చి ఉన్నారు. అట్టి భూమి కాలక్రమంలో వారి కుటుంబాల ఇబ్బందులు దృష్ట్యా క్రయవిక్రయాలు జరిగినందున అవిక్రయాలు పేద కుటుంబాలు వారు మాత్రమే క్రయం పొంది ఉన్నారు అన్నారు. చాలాకాలం నుండి ఆ భూములను వారే సాగు చేసుకుంటున్నారు. ఆ భూములకు పట్టాదారు పాసు బుక్కులు లేనందున ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసా, రైతు బంధు,బ్యాంకు రుణాలు, ధాన్యం అమ్ముకొనుటకు కూడా పలు ఇబ్బందులు పడుతున్నారని మా విన్నపాన్ని సహృదయంతో ఆలకించి మా రైతు సోదరులకు ప్రభుత్వ నిబంధన ప్రకారమే పట్టాదారు పాస్ బుక్కులు మంజూరు చేయగలరని కలెక్టర్కు ఆయన విజ్ఞప్తి చేశారు

## మృతి చెందిన విద్యుత్ ఆపరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన మర్కుక్ కర్ణాకర్ రెడ్డి

**మర్కుక్ ఏప్రిల్ 21 (మీడియా టుడే)**

అత్తగారింటి నుంచి తిరిగి వస్తుండగా జరిగిన దుర్ఘటనలో విద్యుత్ కార్మికుడు నాగరాజు మృతి చెందిన విషయం తెలిసిందే.మంగళవారం బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి ,మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి , రూ. 10 వేల ఆర్థికసహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ బుల్లే రాణి మల్లేశం, ఉప సర్పంచ్ సాయిని మహేష్, మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,వార్డు సభ్యులు, బబ్బూరి సతీష్ గౌడ్,నాయకులు, మాధవరెడ్డి, సుధాకర్ రెడ్డి , పాపోల్ల రాజు, బబ్బూరి శ్రీనివాస్ గౌడ్ పుట్ట రవి, తదితరులున్నారు.

## ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు అవగాహన




**యాచారం,మార్చి21(మీడియా టుడే )** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమంలో భాగంగా యాచారం మండల కేంద్రంలోని పుడమి పాఠశాలలో మూడు రోజులుగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ నిర్వహించారు.నిర్మాణాత్మక శిక్షణ: సర్వే ప్రశ్నావళిని పూర్తిగా అర్థం చేసుకోవడం జవాబులను ఖచ్చితంగా నమోదు చేయడం.సాంకేతిక నైపుణ్యాలు: జనగణన మొబైల్ అప్లికేషన్ ను ఉపయోగించడం.ఫీల్డ్ సర్వే నియమాలు: ఇళ్లను సందర్శించేటప్పుడు పాటించాల్సిన విధానాలు, నిబంధనలు పర్యవేక్షణ: సూపర్‌వైజర్లు ఎన్యూమరేటర్ల పనిని ఎలా పర్యవేక్షించాలి, డేటా నాణ్యతను ఎలా తనిఖీ చేయాలి.స్వీయ గణన : ప్రజలు తమంతట తామే ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పించామని సెన్సెస్ ఫీల్డ్ ట్రైనర్ డాక్టర్ వరకాల పరమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్టాటిస్టికల్ ఆఫీసర్ కవిత టెక్నికల్ అసిస్టెంట్ సందీప్,ట్రైనర్ సోలోమాన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, ఏప్రిల్ 21**



దళిత ఉద్యమ స్ఫూర్తిదారుడు దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్ మహనీయుల ఆశయ సాధనలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా దేవని రమేష్ ను కాంగ్రెస్ నాయకుల ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బెక్కెం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ గత 20 ఏళ్లుగా సామాజిక కార్యక్రమాలు చేపడుతూ మహనీయుల ఆశయ సాధనలో పనిచేస్తున్నారని కొనియాడారు. సమాజంలో మార్పు కోసం తనవంతు ప్రయత్నంగా ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా దళిత రత్న అవార్డు రావటం సంతోషకరమన్నారు.మారుమూల గ్రామానికి చెందిన రమేష్ జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని రానున్నరోజుల్లో మరిన్ని ప్రోత్సాహకాలు అందుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివ నాయుడు,తూర్పింటి కురుమూర్తి, డిఎన్ కృష్ణ,రాముడు,గుండ కిరణ్ కుమార్,శివశంకర్, సహదేవుడు,స్వాములు, చంద్రశేఖర్, ఆదినారాయణ, చిన్న పుల్లయ్య, రాములు, వెంకట్రాముడు, నరసింహ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతారంలో ప్రజా బాటలో విద్యుత్ శాఖ

### సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కారం

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 21**




రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అనంతారం గ్రామంలో "ప్రజా బాట' 'కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలను పరిశీలించి , వినియోగదారుల వద్దకు వెళ్లి తక్కువ వోల్టేజ్ , బిల్లులు,లూజ్ వైర్లు వంటి సమస్యలను తెలుసుకుని పరిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వొల్లల రజిత వెంకటేశం మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కారం పొందాలని సూచించారు.ఏఈ నగేష్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ నగేష్, లైన్ మెన్‌లు, హెల్పర్లు , రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంటల పరిశీలన



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 21:**
రాయికల్ మండలం ఆలూరు, వీరాపూర్, ధర్మాజీపేట, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లోని పలు ఉద్యాన పంటల సాగు, మల్బరీ సాగు, మష్రూమ్ పంట సాగును మంగళవారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి కె. లత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలూరు గ్రామంలో పుచ్చ, బీర, టమాట పంటలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి, మొక్కలకు సక్రమంగా డ్రిప్ ద్వారా నీటిని అందించినట్లయితే గెలల బరువు పెరుగుతుందని సూచించారు. వీరాపూర్ లో ప్లాస్టిక్ మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న లిల్లి పూల సాగును పరిశీలించి సస్యరక్షణ చర్యలు వివరించారు. ధర్మాజిపేట, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లోని పట్టు పరిశ్రమ షెడ్డు నిర్మాణాలను పరిశీలించి... మల్బరీ సాగు వల్ల కేవలం నెల రోజుల్లో ఆదాయం పొందవచ్చని, ఉద్యాన శాఖ ద్వారా షెడ్డు నిర్మాణానికి రైతుకు రూ. 2,25,000 సబ్సిడీ అందజేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. స్వాతి, ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బంది రాజేష్, కుమార్ డ్రిప్ కంపెనీ సిబ్బంది సురేష్, తిరుపతి, రైతులు తదితులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

### జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన రేస్ విద్యార్థులు

**కోదాడ, ఏప్రిల్ 21 (మీడియా టుడే)-:**




జేఈఈ మెయిన్స్ సెషన్- 2 ఫలితాలను సోమవారం ఎన్ టి ఏ విడుదల చేసింది.ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన మొక్క చరణ్ సాయి 99.56 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో 1583, చిలుకూరు భాను శంకర్ 98.76 పర్సంటైల్ 5225, ఐ. కృష్ణ చరణ్ 97.25 పర్సంటైల్ సాధించి 6274 ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరి విభాగాలలో గుండ్లపల్లి రమ్యశ్రీ (ఈడబ్ల్యూఎస్) 431, చింతకాయల కార్తీక్1489 (ఓ బి సి), బానోతు గణేష్6148 , ఎం .సంజీవ్ 9132లు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు .అడ్వాన్స్ కు అర్హత సాధించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి తెలిపారు.దేశవ్యాప్తంగా ఎన్ఐటీల, ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షల్లో తమ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కాలేజీలో సరైన శిక్షణ, విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి అధ్యాపకుల మార్గదర్శకత్వం వలన ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత పాలిటెక్నిక్ సెంటర్లో రెండో విడత మెటీరియల్ పంపిణి

### విద్యార్థులు కష్టపడి చదివి మంచిర్యాంకులు సాధించాలి




**కోదాడ, ఏప్రిల్ 21 (మీడియా టుడే)-:**
అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (అస్క), కోదాడ ఉచిత పాలిటెక్నిక్, టీజీ ఆర్జెసి కోచింగ్ సెంటర్ లో రెండో విడత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ఆస్క సభ్యులు స్థానిక ఎమ్మెస్ కళాశాలలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాగి గురవయ్య, రిటైర్డ్ ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ కుడుముల స్వామి దాసులు పాల్గొని మెటీరియర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశ పరీక్షకు సమయం తక్కువ ఉన్నందున ఉపాధ్యాయులు చెప్పే అంశాలు జాగ్రత్తగా విని ఇంటిదగ్గర బాగా మోడల్ పేపర్స్ ప్రాక్టీస్ చేసి ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు తెచ్చుకొని మీకు నచ్చిన కోర్సు ఎంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఆస్క ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి గారు, కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, నందిపాటి సైదులు, చేకూరి రమేష్, అమరబోయిన వెంకటరత్నం, మేళ్లచెరువు వీరభద్రం, కనుకు శ్రీకాంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నీతి ఆయోగ్ విడుదల చేసిన "దివ్య భారత్"

### పర్యాటక నివేదికలో తెలంగాణకు స్థానం

### తెలంగాణ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో

### గుర్తింపు లభించడం గర్వకారణమని మంత్రి జూపల్లి అన్నారు.



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 21:**
తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, నీతి ఆయోగ్ విడుదల చేసిన "దివ్య భారత్" పర్యాటక నివేదికలో తెలంగాణకు స్థానం లభించడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ నివేదికలో తెలంగాణ యొక్క విభిన్న పర్యాటక ప్రత్యేకతలు ప్రతిఫలించాయని ఆయన అన్నారు.హుస్సేన్ సాగర్, గోల్కొండ కోట, భోంగిర కోట వంటి చారిత్రక ప్రదేశాలు, యాదాద్రి ఆలయం, భద్రాచలం ఆలయం వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని మంత్రి తెలిపారు.అలాగే కుంటాల జలపాతం, బొగత జలపాతం వంటి సహజ సౌందర్యాలు, సమ్మక్క-సరలమ్మ జాతర వంటి ప్రసిద్ధ ఉత్సవాలు, పోచంపల్లి ఇకట్ వంటి సంప్రదాయ హస్తకళలు తెలంగాణ పర్యాటక ఆకర్షణను మరింత పెంచుతున్నాయని ఆయన చెప్పారు.తెలంగాణకు రావాలని పర్యాటకులను ఆహ్వానిస్తూ, సంప్రదాయాలు, రుచికరమైన వంటకాలు, ప్రకృతి సౌందర్యం కలగలిపిన సంపూర్ణ పర్యాటక అనుభవాన్ని రాష్ట్రం అందిస్తుందని మంత్రి అన్నారు. పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ప్రచారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కూడా ఆయన స్పష్టం చేశారు.

## విద్యార్థి సమస్యలను పరిష్కరించిన ఎన్ఎస్‌యూఐ వరంగల్ జిల్లా నాయకులు

### విద్యార్థులపై దౌర్జన్యాలు సహించం- ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకుడు బొల్లం నితిన్ హెచ్చరిక

### ఎన్ఎస్ యూ ఐ నాయకులను అభినందనలు తెల్పిన విద్యార్థులు



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 21,మీడియా టుడే.**
నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలోని బాలాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలకు ఎట్టకే లకు పరిష్కారం లభించింది. సంబంధం లేని ఫీజుల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తు న్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు యాజమాన్యంపై ఆరోపించారు.ఫీజులపై వివరణ కోరిన తల్లిదండ్రులతో యాజమాన్యం నిర్లక్ష్యంగా, దురుసుగా ప్రవర్తించిందని బాధితులు వాపోయారు. "మీరు ఏం చేయలేరు" అన్నట్టుగా వ్యవహరించడంతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది.ఈ నేపథ్యంలో విద్యార్థులు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ అఫ్ ఇండియా (చీూఖ×) వరంగల్ జిల్లా నాయకుడు బొల్లం నితిన్‌ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఆయన తన బృందంతో కాలేజీకి చేరుకుని యాజమాన్యాన్ని నిలదీశారు. విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాన్ని తీవ్రంగా ప్రశ్నిస్తూ, ఫీజుల వసూళ్లపై పూర్తి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.(చీూఖ×) ఎన్ ఎస్ యూ ఐ జోక్యంతో యాజమాన్యం దిగివచ్చి విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అంగీకరించింది. అనవసర ఫీజులపై పునర్విచారణ చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఎన్ ఎస్ యూ ఐ చీూఖ× నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ కార్మికుల డిమాండ్స్ పై ప్రభుత్వం సానుకూలం

### -మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 21 :**
టిఎస్ ఆర్టీసి కార్మికుల అంశంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలు పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసింది.ఆర్టీసీ ప్రతినిధులంతా కమిటీకి మీ అంశాలు విన్నవిస్తే ఉప ముఖ్యమంత్రి, నేను ప్రభుత్వం దగ్గర కూర్చొని అధికారుల దగ్గర నివేదిక తీసుకొని సమస్యలు పరిష్కారం చేస్తాం.65 లక్షల మంది ప్రయాణికులు ప్రతి రోజు అందులో గ్రామీణ ప్రాంత పేద ప్రజలు ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు బస్సుల్లో ప్రయాణం చేస్తుంటారు.ఈ బస్సు ప్రయాణం పేదవాళ్ళకి లైఫ్ లైన్:ఉద్యోగులుగా మీరు ప్రభుత్వం గా మేము కలిసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత ఉంది.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ఉద్యోగుల సంక్షేమం ప్రయాణికుల సౌలభ్యం చూస్తాంఎలాంటి బెషజాలలకు పోకుండా అధికారుల కమిటీ కి మీ సమస్యలు విన్నవించండి ఆ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్ వేడుకలు

### భూమి మీద దేవతలు తల్లిదండ్రులే

**కోదాడ ఏప్రిల్ 21 (మీడియా టుడే)-:**




ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో జోనల్ ఇంచార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్ వేడుకలు నిర్వహించారు. స్నేహలత మాట్లాడుతూ విద్యార్థుల ప్రతి విజయానికి కారణం తల్లిదండ్రులే అని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తల్లిదండ్రులతో సమానమని అన్నారు. ప్రతి విద్యార్థికి మొదటి పాఠశాల తమ ఇల్లే అని, మొదటి టీచర్ తల్లిదండ్రులని అన్నారు. భూమి మీద దేవతలు తల్లిదండ్రులే అని అన్నారు. విద్యార్థుల ప్రతి విజయంలో తల్లితండ్రుల పాత్ర అమోఘమని అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు విద్యార్థుల కోసం తమ జీవితాలను అర్పిస్తారని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల యొక్క అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. మన పాఠశాల సంస్కృతి,సంప్రదాయాలకి నిలయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు

**మీడియా టుడే గజ్వేల్ ఏప్రిల్ 21**



చిన్ననాటి నుంచి ఆడిపాడి చదువుకున్న స్నేహితుడి అకాల మరణాన్ని ఆ మిత్ర బృందం జీర్ణించుకోలేకపోయింది. ఆ స్నేహితుడి కుటుంబానికి ఎలాగైనా అండగా నిలవాలని భావించి అందరూ కలిసి మంగళవారం 50 వేల రూపాయల చెక్కుతో పాటు 150 కిలోల బియ్యాన్ని మిత్రుడి కుటుంబానికి అందజేసి తమ స్నేహాన్ని చాటుకున్నారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ కు చెందిన జెయాల యాదగిరి అనే మిత్రుడు రెండు సంవత్సరాల క్రితం సంగాపూర్ రింగు రోడ్డు సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంభ సభ్యులు ఎన్నో డబ్బులు వెచ్చించి అప్పటి నుంచి చికిత్స అందిస్తున్నా ఆరోగ్యం కుదుటపడలేదు. ఆదివారం అనారోగ్యంతో బాధపడుతూ యాదగిరి చనిపోయాడు. అతనికి భార్య, కొడుకు తల్లితండ్రులు ఉన్నారు. మిత్రుడి మరణాన్ని తెలుసుకున్న అతని 1995 - 96 ఎస్సెస్సీ బ్యాచ్ మిత్రులందరూ కలిసి మంగళవారం యాదగిరి కుటుంబానికి రూ.50 వేల చెక్కుతో పాటు ఒక క్వింటాల్ నర బియ్యాన్ని అందజేశారు.

## విద్యార్థులకు మెడల్స్ అందజేత

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 21:**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో విక్రమ్ ఎడ్యుటేక్ ఐఐటి-నీట్ ఫౌండేషన్ కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు మంగళవారం గోల్డ్, సిల్వర్ మెడల్స్ తో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఐఐటి-నీట్ తో విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మచ్చ లలిత, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, అప్సర్, వెంకటేష్, షారు, సంజన, రజిత, మంజుల, స్రవంతి, సౌజన్య, అనూష, కవిత, నిహారిక, సాయి హర్ష, మమత తదితరులు పాల్గొన్నారు.

# తీగలకుంటపల్లి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## -సర్పంచ్ మ్యాకల స్వర్ణలత




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 21 :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. తీగలకుంటపల్లి గ్రామంలో రెండు సంవత్సరాల నుంచి లేని అభివృద్ధి గత కొన్ని నెలలలో మార్పు చేశామని అన్నారు. తీగలకుంటపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కనిపిస్తుంది అని ప్రజలు తెలిపారు. సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన నుండి తాను రోజుకు 12గంటలు ప్రజలతో మమేకమై అన్ని వార్డులలో ఏ సమస్యలున్న వచ్చిన వెంటనే తీర్చడం వెనుక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తీగలకుంటపల్లి గ్రామంలో వార్డ్ మెంబర్లు ఏ పని చెప్పిన కాదనకుండా వెంటనే తక్షణమే వాటిని పరిష్కరించడం ఒక తీగలకుంటపల్లి సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి కి చెందింది. గత ప్రభుత్వంలో 2సంవత్సరాల నుంచి లేని అభివృద్ధి ఇప్పుడు కనిపిస్తుందని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. విద్యావంతురాలైన తీగలకుంటపల్లి సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి రోజు 12గంటల వ్యవధిలో తనకు నిద్రాహారాలు మాని తనకు తోచిన వార్డులో తోచిన పనిని గ్రామ పంచాయతీ సిబ్బందితో గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ. అందరు వార్డ్ మెంబర్లు చెప్పిన విధంగా వారి వారి వార్డులలో వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతూ.యువ రక్తాన్ని తనంటే ఏంటో నిరూపించుకోవడం జరుగుతుందని ప్రజలు తెలిపారు. గతంలో ఏదైనా జరగొచ్చు గత రెండు సంవత్సరాల నుంచి లేని అభివృద్ధి ఇప్పుడు కొన్ని నెలలలో చేసి చూపిస్తున్నారని ప్రజలు తీగలకుంటపల్లి సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి అభినందిస్తున్నారు. తన మన అని అభిప్రాయం లేకుండా కుల మతాలకు అతీథంగా సేవ చేస్తూ ప్రజా మార్గంలో నడుస్తూ.తనకు ప్రజలు కట్టిన పట్టాన్ని నిరూపిస్తూ ముందుకు సాగుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ..ఒక్క ఫోన్ చేసి చెప్పిన వెంటనే పరిష్కారం చేస్తున్నారని ప్రజలు సంతోష పడుతున్నారు.ఈ లాంటి సర్పంచును గతంలో ఎన్నడూ చూడలేదని తీగలకుంటపల్లి ప్రజలు సంతోష పడుతున్నారు. గత కొన్ని నెలలైనా అధికారం చేపట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ చెప్పిన వెంటనే తక్షణమే తన కర్తవ్యం గా తన ఇంటి సమస్యగా తీసుకొని తానున్నానంటూ. ముందుకు వెళుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని ప్రజలు సర్పంచ్ అంటే ఇలాగే ఉండాలని చూసి నేర్చుకోవాలని ఇతర గ్రామని చెందిన గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. తక్షణమే అర్ధరాత్రి అయిన అపరాత్రైన అని కాకుండా తనకు కాల్ చేసిన వెంటనే తీగలకుంటపల్లి ప్రజలకు ఐదు నిమిషాలు,పది నిమిషాల్లో అందుబాటులో ఉండి అక్కడ సమస్యను పరిష్కరించడం తన యువ రక్తాన్ని నిరూపిస్తూ ఒక యువకురాలు గా తీగలకుంటపల్లి సర్పంచ్ అయితే ఎలా ఉంటారో అని నిరూపిస్తూ ముందుకు సాగుతూ వెళ్తున్నారు. ప్రజలు తనను సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి ఇలాగే రాబోయే ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని తాను ప్రజల సమక్షంలో తెలుపుతూ. ప్రజలతో అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజలలో ఒకరిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ..తాను ఇలాగే ముందుకు సాగుతానని కేంద్రం నుంచి వచ్చిన నిధులను,రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గ్రామపంచాయతీకి సద్వినియోగం చేస్తూ తీగలకుంటపల్లి గ్రామం అన్ని వార్డులకు వాటిని వినియోగిస్తూ..అనుక్షణం ప్రజల కోసం పనిచేస్తానని ఆమె తెలిపారు. డ్రైనేజీ సమస్యలు గానీ, ముండ్ల పొదలు తొలగించడంలో గాని తనకున్న బడ్జెట్ ను ఉపయోగించి తక్షనే పరిష్కరిస్తాన్ని ఆమె ప్రజల సమక్షంలో తెలిపారు. తీగలకుంటపల్లి ప్రజలు తనను సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి తీగలకుంటపల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మోతే మండలం డ్యూటి లో ఉన్న కానిస్టేబుల్ పై ఇసుక ట్రాక్టర్ డ్రైవరు దాడి

**మోతే ఏప్రిల్ 21 (మీడియా టుడే)**



అక్రమ ఇసుక తరలింపును అరికట్టడానికి మోతే ఎస్. ఐ అజయ్ కుమార్ మరియు మోతే మండల తహశీల్దార్ సంయుక్తంగా కూడలి గ్రామ శివారులోని కూడలి వాగు వద్ద పిక్కెట్ ఏర్పాటు చేసినారు. అట్టి పిక్కెట్ లో ప్రతి రోజు 24 గం. లు ఒక పోలీస్ కానిస్టేబుల్ మరియు ఒక జిపిఓ అధికారి ఇసుక అక్రమ రవాణా జరగకుండా సూర్యాపెట-ఖమ్మం జిల్లాల మధ్య పిక్కెట్ విధులు నిర్వహిస్తారు. సోమవారం నాడు మోతే పోలీస్ కానిస్టేబుల్ కృష్ణం రాజు మరియు కూడలి జిపిఓ సుధాకర్ కలిసి కూడలి వాగు వద్ద పిక్కెట్ డ్యూటి నిర్వహిస్తున్నారు. అదే రోజు రాత్రి సుమారు 08.00 గం. ల సమయములో కాకరవాయి నుండి కూడలి వైపుకు వస్తున్న ఇసుక లోడ్ ట్రాక్టర్ ను డ్యూటి లో ఉన్న కానిస్టేబుల్ ఆపగ అట్టి ట్రాక్టర్ డ్రైవరు తన ట్రాక్టర్ ను ఆపకుండా అతి వేగముగా నడిపినాడు. ట్రాక్టర్ ను కానిస్టేబుల్ తన బైక్ పై ఛేదించి ఆపి ఇసుక రవాణా కు సంబంధించి కాగితాలు ఆడగగా అతను విఫలమయ్యాడు. అట్టి సమయములో అట్టి ట్రాక్టర్ డ్రైవరు తనతో పాటు ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు కలిసి డ్యూటి లో ఉన్న కానిస్టేబుల్ విధులను అడ్డగించి కానిస్టేబుల్ ను చేతులతో కొట్టి దాడి చేసి కింద పడవేసి అక్కడి నుండి ట్రాక్టర్ తో పారిపోయినారు. వెనుక నుండి కారు లో ఒక వ్యక్తి వచ్చి తాను సోలిపురం గ్రామ సర్పంచ్ అని ఇసుక ట్రాక్టర్ ఎందుకు ఆపుతున్నావ్ అని దురుసుగా ప్రవర్తించినాడు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న మోతే ఎస్. ఐ అజయ్ కుమార్ విచారణ జరిపి కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినారు. అట్టి ముగ్గురు వ్యక్తుల పేర్లు తెలుసుకొనగా భూక్యా మధు(ట్రాక్టర్ డ్రైవరు) గ్రామం. రాయకుంటా తండా, భూక్యా శ్రీకాంత్ ((ట్రాక్టర్ డ్రైవరు కు సహాయంగా వచ్చిన వ్యక్తి), నునవత్ అశోక్ (సోలిపురం సర్పంచ్). కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన మోతే ఎస్. ఐ అజయ్ కుమార్

# “ టీచర్ తలిస్తే రాయిని కూడా వజ్రంగా మార్చగలరు”

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్. ఏప్రిల్21(మీడియా టుడే):-** మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతిపై గౌరవ ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడీఓసీలో ప్రభుత్వ ప్రాథమిక, ఉప ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 19,775 మంది విద్యార్థులు చదువుతున్నారని, మొత్తం 192 ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్‌ఔట్‌లను తగ్గించి, నమోదు (ఎన్రోల్మెంట్) శాతాన్ని పెంచాలని సూచించారు. విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రావీణ్యంతో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, భవిష్యత్తులో యంత్రాల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో చదువుతో పాటు మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించాలని అన్నారు. అపజయాల సమయంలో విద్యార్థులకు అండగా నిలిచి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని సూచించారు. విద్యార్థులకు సోషల్ బిహేవియర్, కుటుంబ విలువలు, ఇతరులతో వ్యవహరించే నైపుణ్యాలపై అవగాహన కల్పించాలని, శారీరక శిక్షలు కాకుండా సరైన మార్గదర్శకంతో వారిని సరిదిద్దాలని పేర్కొన్నారు. “టీచర్ తలిస్తే రాయిని కూడా వజ్రంగా మార్చగలరు” అంటూ ఉపాధ్యాయుల పాత్రను కొనియాడారు. డిజిటల్ బోర్డులు, డిజిటల్ పాఠ్యపుస్తకాల వినియోగంతో విద్యార్థుల ఫలితాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత శాతం 50% నుంచి 94% వరకు పెరిగినట్లు వెల్లడించారు. “శతశాతం” కార్యక్రమాన్ని 8, 9 తరగతులకూ విస్తరించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, పాఠశాలల ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరాల కోసం ప్రత్యేక ఫారమ్ రూపొందించామని, అవసరాలను తెలియజేయాలని సూచించారు. అవసరమైన నిధులను సమీకరించడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరని, దీనికి ఎన్. ఎం. ఎం.ఎస్. పరీక్షల ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులను సన్మానించినట్లు తెలిపారు. ట్రిపుల్ ఐటీ శిక్షణలో భాగంగా ఉదయం 5 గంటల నుంచే బోధన నిర్వహించిన ఉపాధ్యాయుల నిబద్ధతను ప్రశంసించారు. గవర్నమెంట్ బాలికల జూనియర్ కాలేజీలో 992 మార్కులు సాధించడం లెక్చరర్ల కృషి ఫలితమని పేర్కొన్నారుజిల్లా విద్యాధికారి, ఏఎంవో సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పాఠశాలల సమస్యలపై పూర్తి వివరాలు అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు వృత్తిపరమైన కోర్సులపై దృష్టి పెట్టాలని, ఈ సంవత్సరం వోకేషనల్ కోర్సుల్లో 1000 మందికి పైగా విద్యార్థులు చేరినట్లు తెలిపారు. ూజ సెంటర్‌లో 340 మందికి అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ అందుతున్నదని చెప్పారు. పాలిటెక్నిక్ కళాశాలలో మంచి సాంకేతిక విద్యా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు గణితం, సైన్స్ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థుల కోసం ఎస్‌డీఎఫ్ నిధులతో బస్సు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తే సమాజంలో మార్పు సాధ్యమని పేర్కొంటూ, ముఖ్యమంత్రి విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఈ విద్యా యజ్ఞానికి అందరూ చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, జగపతి రావు, ఫరూక్ హుస్సేన్, వెంకట నర్సయ్య, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆశాకిరణంగా

# శ్రీ భవాని ఫిజియోథెరపీ క్లినిక్



**నారాయణఖేడ్:** మున్సిపల్ పట్టణ పరిధిలోని శ్రీ భవాని ఫిజియోథెరపీ క్లినిక్ నిరుపేదలకు ఆశాకిరణంగా నిలుస్తోంది. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఇక్కడ నాణ్యమైన ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉండటంతో ఎంతోమంది ఉపశమనం పొందుతున్నారు.క్లినిక్‌లో సేవలందిస్తున్న డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ, ఎముకలు విరగడం, కీళ్ల నొప్పులు, నరాల బలహీనత, పక్షవాతం వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఫిజియోథెరపీ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శస్త్రచికిత్స తర్వాత కోలుకునే దశలోనూ ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు.ప్రత్యేక వ్యాయామాలు, ఆధునిక పరికరాలతో చికిత్స అందించడం ద్వారా రోగుల్లో క్రమంగా చలనం పెరుగుతుందని, నొప్పులు తగ్గి సాధారణ జీవనశైలికి చేరుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా పక్షవాతం వచ్చిన రోగులు నిరంతర చికిత్స తీసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన వారికి తక్కువ ఖర్చుతో సేవలు అందిస్తున్న ఈ క్లినిక్, నారాయణఖేడ్ ప్రాంత ప్రజలకు వరంగా మారింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఫిజియోథెరపీపై అవగాహన పెంచుకొని, అవసరమైన సమయంలో చికిత్స పొందాలని డాక్టర్ భాస్కర్ సూచించారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం సేవలు మరువ లేనివి




**కోదాడ, ఏప్రిల్ 21 (మీడియా టుడే)-:** పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత కోచింగ్ లు ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఎం ఎస్ జూనియర్ కాలేజ్ లో అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో వేసవిలో 10 వ తరగతి పూర్తి ఐన విద్యార్థులు పాలిటెక్నిక్, టీజీఆర్ జెసి, టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ జె సి లలో ప్రవేశానికి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం 2012లో స్థాపించి 15 సంవత్సరముల పాటు పేద విద్యార్థులకు గతంలో వీఆర్వో, వీఆర్‌ఏ, కానిస్టేబుల్స్ ఉద్యోగాల కొరకు కోచింగ్ తీసుకొని ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి స్థిరపడడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులు కోచింగ్ ద్వారా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి పాలిటెక్నిక్, టి ఎస్ ఆర్ డబ్ల్యు జే సి, టీజేఆర్జెసి లో సీట్లు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా తరుపున కొంత నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, కోర్స్ కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు, నిర్వాహకులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 21, 2026:** జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని నమ్నూర్ డివిజన్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఈ నేపథ్యంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతుల కొరకు వసతులు, ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమ మిషన్, గోనె సంచులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో రైతులు దళారుల కారణంగా పంట కొనుగోలులో చాల మోసపోయారని, ఇప్పుడు ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయడం శుభ పరిణామమని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండాలని సూచించారు. స్థానిక రైతులు తమకు మరొక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి సంబందిత మార్కెటింగ్ అధికారులతో చర్చించి త్వరలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు డి.సుభాష్, వ్యవసాయ అధికారి రామకృష్ణ, మార్కెట్ కమిటి చైర్మన్ ముని, డివిజన్ కార్పొరేటర్ లు లగిశెట్టి రాజయ్య, రాచమల్ల కమల, టి.ఎం.సి. చంద్రయ్య, వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, ఏరియా లెవెల్ ఫెడరేషన్ ప్రతినిధి సామల మల్లీశ్వరి, మహిళా సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103